17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
శనివారం | 22 జూన్ 2024 | పేజీలు 11

## మోహినీ అవతారంలో ప్రసన్న వెంకటేశ్వరుడు దర్శనం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** మోహిని అవతారం దారుడై ప్రసన్న వెంకటేశ్వరస్వామి పల్లకిలో ఊరేగితో భక్తులకు దర్శనమిచ్చారు. అప్పలాయగుటలో వెలసిన శ్రీప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం ఐదో రోజు స్వామి వారి పల్లకిసేవ ఉదయం 8 నుంచి 9వరకు వేడుకగా జరిగింది. మంగళ వాయిద్యాలు నడుమ భక్త భజనబృందాల కోలాటా చెక్కభజనల మధ్య స్వామివారి వాహన సేవ ఆలయ మాడ వీధుల్లో కోలాహలంగా సాగింది. అనంతరం స్వామి అమ్మవార్లకు వేడుకగా స్నపన తిరుమం జనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు, కొబ్బరి నీళ్ళతో అభిషేకం చేశారు. కాగా రాత్రి 7.30 గంటల నుంచి నుంచి గరుడ వాహనసేవ అత్యంత వైభవోపేతంగా సాగింది. స్వామివారికి అత్యంత ప్రీతిపాత్రమైన గరుడ పై సర్వాంగ సుందర అలంకార రూపుడై ఆలయ మాడావీధుల్లో విహరిస్తూ భక్తులను కనువిందు చేసి అభయమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో గోవింద రాజన్, ఏఈవో రమేష్, కంకణ భట్టర్ సూర్యకుమార్ ఆచార్యులు, సూపరింటెండెంట్ శ్రీవాణి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శివకుమార్ పాల్గొన్నారు.



## భూసార పరీక్షల జాడేదీ..!



భూసారం తెలిసేదెలా..!

భూమిని రక్షించేదెలా...!

భూసార పరీక్షలు పట్టని వ్యవసాయ శాఖ...

సీజన్ ఆరంభమైనా పరీక్షలు శూన్యం..!

భూమిని పరీక్షించాలి.. పోషకాల విలువలు గుర్తించాలి... సీజన్ ముందే సిద్ధం చేయాలి... ఫలితాలు రైతుకు అందజేయాలి... సాగుకు సిద్ధం చేయాలి... భూసార పరీక్ష ఊసే లేదు... పరీక్షించింది అసలు లేదు... పోషకాల గణాంకాలు తీసింది లేదు... సీజన్ వచ్చేసింది... సాగుకు సిద్ధమైపోయారు... భూమిని రక్షించే వారెవరు.. వ్యవసాయ శాఖ నిర్లక్ష్యం... పెరగనున్న పెట్టుబడులు... కోల్పోనున్న భూ సహజత్వం.

**వి.కోట, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా వి.కోట వ్యవసాయంలో ప్రధాన వనరు భూమి. దీని ఆరోగ్యంగుంటేనే రైతు బాగుంటాడు... మూస వ్యవసాయ విధానాలతో భూ సహజత్వాన్ని కోల్పోయే ప్రమాదం మెండుగా ఉంది. ప్రభుత్వం భూ రక్షణకు చర్యలు తీసుకుంది. గత కొన్నేళ్లుగా భూసార పరీక్షలు జరుపుతోంది. ప్రతిఏటా వ్యవసాయ శాఖ ద్వారా భూసార పరీక్షలు జరిపేందుకు ఆదేశాలు జారీ చేసింది. ఖరీఫ్ సీజన్నె...రుతి రుతుపవనాల ముందు భూసార పరీక్షలు జరపాల్సిన బాధ్యత వ్యవసాయ శాఖది. గ్రామస్థాయిలో రైతులకు అవగాహన కల్పించి భూసార పరీక్షలు జరుపుకునేలా చూడాలి. భూసార పరీక్షల ద్వారా భూమిలో సహజ పోషకాలైన నత్రజని,భాస్వరం, పొటాష్ స్థాయిని గుర్తించాలి. కర్బన పదార్థ శాతాన్ని గణించాలి. సహ పోషకాలైన మెగ్నీషియం,క్యాల్షియం, సూక్ష్మ పోషకాలు అయిన జింక్, బోరాన్, ఐరన్, కాపర్, క్లోరిన్, మాలేప్డినం, మాంగనీస్, తదితర మూలకాల ఎంత మొత్తంలో ఉన్నాయో లెక్కకట్టాలి. ఆ మేరకు లోపాల నివారణకు సేంద్రీయ, జీవ రసాయన, రసాయన ఎరువులు ఎంత మొత్తంలో వాడాలో సిఫార్సులు

మిగతా 2లో

## ప్రమాణ స్వీకారం చేసిన ఎమ్మెల్యేలు




వివరాలు
లోపలి పేజీలో

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

ప్రపంచ దేశాలకు యోగా శాస్త్రంను అందించిన ఘనత భారతదేశం కు దక్కింది

జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** యోగాతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చునని జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారంచిత్తూరు పివికేఎన్ గ్రౌండ్స్‌లో 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమమును పురస్కరించుకొని చిత్తూరు జిల్లాయంత్రాంగం పివికేఎన్ గ్రౌండ్స్‌లో యోగా దినోత్సవ కార్యక్రమంను నెహ్రూ యువకేంద్రం, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసారు. జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ దైనందిక జీవితంలో యోగాను ఒక భాగం చేసుకోవాలనన్నారు. ప్రపంచ దేశాలకు యోగా శాస్త్రంను అందించిన ఘనత భారతదేశంకు దక్కిందనన్నారు. ఒత్తిడిని తగ్గించుకోవడానికి, ఆరోగ్య సమస్యలు ఉన్న వారికి చక్కటి పరిష్కారం యోగ ద్వారాఅందుతుందనన్నారు యోగ గురువుల ఆధ్వర్యంలో ఆసనాలను నేర్చుకొని అవలంబించాలని సూచించారు. యోగాతో లభించేశారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్య ప్రయోజనాలనుప్రోత్సహించడానికి యోగా దోహదపడు తుందన్నారు. జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యోగా



మిగతా 2లో

# భూసార పరీక్షల జాడేదీ..!

(మొదటిపేజీ తరువాయి)



చేయాల్సి ఉంది. అయితే ప్రస్తుతం భూసార పరీక్షలు ఊసెత్త లేదు. వ్యవసాయ శాఖ అధికారి నిర్లక్ష్యం భూసార పరీక్షలు జరుపుకు నేందుకు రైతులకు అవకాశం లేక పోయింది. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ జూన్ ఒకటో తేదీ నుండి ప్రారంభ మవుతుంది. ప్రతి ఏటా మే నెలలో భూసార పరీక్షలు జరిపేవారు. అయితే ఈ ఏట వాటి జాడే కాన రాలేదు. దీంతో విచ్చలవిడి రసాయ నాల వినియోగం పెరిగే ప్రమాదం ఉంది. భూమి సహజ లక్షణాలను కోల్పోవాల్సిన దుస్థితి దాపరిస్తోంది.పోషకాలు స్థాయి తెలి యక రైతులు ప్రైవేట్ దుకాణ యజమానులు సూచించిన ఎరువులను అధిక మొత్తంలో భూమిపై చల్లుతున్నారు.దీంతో రసాయన వ్యర్థాలు భూమిలో అధికమై పంటలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. పర్యావరణం దెబ్బ తినే అవకాశం ఉంది. పైరుకు కావాల్సిన మొత్తం ఎరువులు తీసుకుని మిగిలినవి భూమిలో వ్యర్థాలుగా మిగిలిపోతున్నాయి. మరి కొంత ఆవిరై వాతావరణంలో కలసి పోతున్నాయి. దీంతో పర్యావరణ సమ తుల్యత దెబ్బతింటుంది. సేంద్రీయ కర్బనం భారీ స్థాయిలో భూముల్లో తగ్గిపోయింది. 0.50 శాతానికిలోపే ఉంది. దీని నివారణకు పెద్ద మొత్తంలో పేడ ఎరువులు సేంద్రియ ఎరువులు భూమికి వేయాల్సి ఉంది. లేక పోతే పంటలు సక్రమంగా పండవు.రైతులకు పెట్టుబడి ఖర్చులు భారీగా పెరుగుతాయి. పంటల దిగుబడి తీవ్ర ప్రభావం చూపు తుంది. అప్పుల పాలవ్వాల్సిన దుస్థితి నెల కొంటుంది. రైతుల జేబులకు చిల్లులు పడడం ఖాయం అవుతుంది.వ్యవసాయ నిర్లక్ష్యం.. రైతుకు శాపంగా మారింది.ప్రతి ఏటా జరిపే భూసార పరీక్షలపై అధికారి చొరవ చూపకపోవడంతో రైతులు నష్టపోవా ల్సిన దుస్థితి ఏర్పడిందని రైతులు వాపోతు న్నారు. జిల్లా అధికారులు ఇకనైనా స్పందిం చి భూసార పరీక్షలపై దృష్టి పెట్టని వ్యవ సాయ శాఖ అధికారిపై చర్యలు తీసుకొని భూసార పరీక్షలకు చొరవ చూపాలని రైతులు కోరుతున్నారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం

(మొదటిపేజీ తరువాయి)

దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు, డిఆర్ఓ బి.పుల్లయ్య, డ్వామా పిడి ఎన్. రాజశేఖర్, వీరితో పాటు డిఎఫ్ఓ చైతన్య కుమార్ రెడ్డి, ఏఎస్పీ అడ్మిన్ ఆరిపుల్లా, పిఆర్ఎస్ ఈ చంద్రశేఖర్ రెడ్డి, డిఆర్డిఎ పిడి తులసి, డిపిఓ లక్ష్మి,నెహ్రూ యువ కేంద్రం కోఆర్డినేటర్ ప్రదీప్ కుమార్, జిల్లా స్పోర్ట్స్ అధికారి బాలాజీ, సమగ్ర శిక్ష ఏపిసి వెంకట రమణా రెడ్డి,సిపిఓ సాంబశివ రెడ్డి, జిల్లా అధికారులు,వారి సిబ్బంది, మహిళలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. పీవీకేఎన్ వాకర్స్ అసోసియేషన్ యోగ బృందం యోగ గురువులు బాబు, అనులచే పలు ఆసనాలను ప్రదర్శించగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు వాటిని అనుకరిస్తూ ఆసనాలను వేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో పాల్గొన్న యోగ గురువులకు జిల్లా యంత్రాంగం తరపున జిల్లా జాయింట్ కలెక్టర్, ఎస్పీ, డిఎఫ్ఓలచే సన్మాన కార్యక్రమం చేశారు.



# అంబరాన్నంటిన పులివర్తి నాని ప్రమాణ స్వీకార సంబరాలు

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** పాకాల మండలం, కావలివారిపల్లి పంచాయితీలో ఎమ్మెల్యే పులివర్తి నాని 25 సంత్సరాల తరువాత చంద్రగిరి నియోజకవర్గం నుంచి 43,852 ఓట్ల భారీ మెజారిటీతో గెలిచి మొదటిసారిగా అసెంబ్లీలోకి అడుగు పెట్టి ప్రమాణం స్వీకారం చేసిన సందర్భంగా కావలివారిపల్లి గ్రామంలో శుక్రవారం ప్రమాణ స్వీకార విజయోత్సవ సంబరాలు అంగరంగ వైభవంగా ఢమరుక వాయిద్యాలతో, బాణసంచా డీజే సాంగ్స్‌లతో పెద్ద పండుగ వాతావరణం చోటు చేసుకొనింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గ్రామ పంచాయతీ సర్పంచ్ పొలకల చెంగాల రాయులు, చంద్రగిరి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు క్రిష్ణమనేని సావిత్రి మండల నాయకులు బొల్లినేని మహేష్ కుమార్, జగదీష్, శివకుమార్, శశిధర్, చిట్టిబాబు, రాము, పార్టీ కార్యకర్తలు, నాయకులు, యువత పెద్ద ఎత్తున పాల్గొని శుభా కాంక్షలు తెలియజేశారు.



# యోగాతో శారీరక, మానసిక ఆరోగ్య ప్రయోజనాలు

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** యోగాతో శారీరక, మానసిక, ఆధ్యాత్మిక, ఆరోగ్య ప్రయోజనాలు



కలుగుతాయని వీటిపై అవగాహన పెంచు కోవడం కోసమే ప్రతి ఒక్కరూ ప్రపంచ యోగా దినోత్సవం జరుపు కోవాలని మండల ఎంపీపీ మహా సముద్రం హేమలత సురేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం ప్రపంచ యోగ దినోత్సవం పురస్కరించు కొని, స్థానిక పాఠశాలలో విద్యార్థులు వచ్చే యోగాసనాలపై అవగాహన కల్పించారు. యోగ అంటే కేవలం శారీరక శ్రమ మాత్రమే కాదని, శ్వాస వ్యాయామాలతో కూడుకుని, మనుషులలో ఉన్నటువంటి ఒత్తిడిని, ఆందోళన ను తగ్గించి, వారిని నిరాశ, నిస్పృహల నుండి బయటకు తీసుకురావడానికి ఉపయోగపడు తుందనీ ఆయన తెలిపారు. అదేవిధంగా పెనుమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 200 మంది విద్యార్థులచే ప్రత్యేక యోగా ఆసనాలను వేశారు, యోగ ఆసనాల వల్ల కలిగే లాభాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు అదే విధంగా పెనుమూరులోని శ్రీవిద్య ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో 250 మంది విద్యార్థులకు యోగాసనాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విధ్యాశాఖాధికారి భాస్కరనాయుడు, ప్రముఖ కవి హరికృష్ణారెడ్డి, పాఠశాల యాజమాన్యం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెనుమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశులు నాయుడు, కళాశాల అధ్యాపకులు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో యోగా దినోత్సవం

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని చౌడేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ జయప్రకాష్ మాట్లాడుతూ యోగాసనాలు ప్రతిరోజూ గంటసేపు వేయడం వలన మంచి ఆరోగ్యాన్ని, మానసిక ఆనందాన్ని పొందవచ్చని, చదువులో జ్ఞాపకశక్తి పెంపొందించుకోవచ్చని విద్యార్థులకు సూచనలు ఇచ్చారు. అనంతరం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ బాలాజీ విద్యార్థులతో కొన్ని ఆసనాలు వేయించారు. ఆసనాల వల్ల వచ్చే ఫలితాలను వివరించారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సుబ్రహ్మణ్యం, యశోదమ్మ, సురేష్, వెంకటసుబ్బయ్య, ఆదినారాయణ, రవి, రాజేశ్వరి, బాలపోలిరెడ్డి, శాంటమ్మా, నరేష్, నాగార్జున, నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



# అన్నదానం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వంతోనే సుభిక్ష పాలన లభిస్తుందని తిరుమల జనసేన నాయకులు స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆరణి శ్రీనివాసులు పోటీ చేసి భారీ మెజారిటీతో గెలుపొందారు. ఈ మేరకు శుక్రవారం అసెంబ్లీలో ఎమ్మెల్యేగా ఆరణి శ్రీనివాసులు ప్రమాణ స్వీకారం చేశారు.



తిరుమల జనసేన, ఆరణి శ్రీనివాసులు యూత్ రుయా ఆసుపత్రి వద్ద సుమారు 500 మంది పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో పవన్, సుభాష్, మహేష్, సంతోష్, ఆర్య, సాయి అజిత్, లోకేష్ లు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేగా సునీల్ కుమార్ ప్రమాణ స్వీకారంతో మిన్నంటిన సంబరాలు

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** స్థానికుడు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గం అభివృద్ధినికాంక్షించే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ గూడూరు ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారోత్సవం చేస్తున్న సందర్భంగా గూడూరు నియోజవర్గ ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారని ధర్మరాజు దేవస్థానం పాలకమండలి మాజీ చైర్మన్, మాజీ కౌన్సిలర్ వాటాంబేడు శివకుమార్ అన్నారు. వాటాంబేడుబ్రదర్స్ ఆధ్వర్యంలో గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ ప్రమాణస్వీకారం చేస్తున్న సందర్భంగా గూడూరు పట్టణం పాతబస్టాండ్ సెంటర్ వద్ద టీడీపీ నాయకులు సంబరాలు నిర్వహించారు. ఇటీవల జరిగిన 2024 సార్వత్రిక ఎన్నికల్లో గూడూరు అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా సునీల్ కుమార్ గెలుపొంది శుక్రవారం రాష్ట్ర అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా గూడూరు పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్ వద్ద వాటాం బేడు బ్రదర్స్ ఆధ్వర్యంలో ఎల్. ఈ.డి స్క్రీన్ ఏర్పాటు చేసి రాష్ట్ర అసెంబ్లీలో జరుగుతున్న శాసనసభ్యుల ప్రమాణ స్వీకారం కార్యక్రమాన్ని వీక్షించేందుకు ఏర్పాటు చేశారు. పట్టణ పరిధిలోని పలువురు టిడిపి నాయకులు అభిమానులు పాతబస్టాండ్ సెంటర్ వద్దకు చేరుకుని గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ ప్రమాణ స్వీకారాన్ని తిలకించి బాణాసంచా కాల్చి సీట్లు పంపిణీ చేసుకుని సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, భారతీయ జనతా పార్టీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## శివయ్య సేవలో ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు, టీడీపీ నేత



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ అధికారంలో వచ్చిన సందర్భంగా శ్రీకాళహస్తి శ్రీకాళహస్తీశ్వర స్వామిని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు యం ధారు నాయక్ వారి కుటుంబం. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి మనోహర్ నాయక్. తిరుపతి పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షులు సుబ్బయ్య. రాష్ట్ర కార్యదర్శి బాలాజీ నాయక్. తదిత రులు శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ ఎస్టి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ఉల్లాసానికి యోగ ఎంతో అవసరం



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మానసిక ఉల్లాసానికి యోగ ఎంతో ఉపయోగపడుతుందని విశ్రాంతి ప్రధానోపాధ్యాయులు దామోదరం అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం తిరుమలయ్య పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యా ర్థులకు యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఒక్కరూ యోగాను దిన చర్యలో భాగం చేసుకోవాలని ఆయన అన్నారు. శరీరాన్ని, మనసును కలిపేది ధ్యానం ఒకటేనని అన్నారు. కార్యక్రమంలో ముని కృష్ణయ్య, ప్రధానోపాధ్యాయురాలు లలిత కుమారి, పాఠశాల పిడి తిలోకసుందరి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## టీటీడీ ఈఓను కలిసిన మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుపతి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మతో కలిసి తిరుమల స్థానికులు శుక్రవారం గోకులం అతిథి గృహంలో టీటీడీ ఈఓ శ్యామలరావును కలిశారు. సీఎం చంద్ర బాబు చెప్పిన విధంగా తిరుమల ప్రక్షాళనకు చర్యలు తీసుకోవాలని కోరారు. తిరుమల ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలవాలని చంద్ర బాబు ఆశయమనీ, ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. గత ప్రభుత్వం తిరుమలలో అనధికారిక వ్యక్తులకు కేటాయించిన 650 లైసెన్సులను రద్దు చేయాలని కోరారు. ఈఓను కలిసిన వారిలో తిరుమల టీడీపీ అధ్యక్షుడు రాజు యాదవ్, ప్రధాన కార్యదర్శి శివ షణ్ముగం, ఇతర నాయకులు ఉన్నారు.

## చిల్లకూరులో మెరిసిన విద్యా కుసుమాలు





**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** నాణ్యమైన చదువుతోనే సమాజాభివృద్ధి సాధ్యం... పేద కుటుంబాల్లోని సరస్వతి పుత్రులను ప్రోత్సహిస్తే చిచ్చర పిడుగుల్లా రాణిస్తారు. మట్టిలో మాణిక్యంలా తమ తెలివితేటలను ప్రదర్శిస్తారు. సరైన ప్రోత్సాహకం ఉంటే ఉన్నత శిఖరాలను చేరుకుంటారు. నిరు పేద కుటుంబాల్లో వెలుగును నింపేందుకు చదువే వజ్రాయుధం అని భావించిన కేంద్ర ప్రభుత్వం అట్టడుగు స్థాయిలో ఉన్న పేద పిల్లలను ప్రోత్సహిస్తుంది. ఈ క్రమంలో శ్రేష్ట పథకం ఏర్పాటు చేసి పేద కుటుంబాలకు చెందిన దళిత విద్యార్థులను అత్యున్నత ప్రమాణాలతో కూడిన ఇంటర్నేషనల్ పాఠశాలలో చదువుకునేలా అవకాశం కల్పిస్తుంది. ఈ క్రమంలో శుక్రవారం వెలువడిన శ్రేష్ట పరీక్షా ఫలితాల్లో ( స్కీమ్ ఫర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఫర్ స్టూడెంట్స్ ఇన్ హై స్కూల్ ) ఎంట్రన్స్ లో ఫలితాల్లో తాళ్వాయిపాడు జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదివిన విద్యార్థిని వంకపూరి నేత్విక జాతీయ స్థాయిలో 353వ ర్యాంక్ సాధించింది. దాంతో నాలుగు సంవత్సరాలు ఇంటర్నేషనల్ స్కూల్లో ఉచితంగా చదువుకునే అవకాశం లభించింది. ఇటీవల ప్రకటించిన ఎన్.ఎం.ఎం.ఎస్ ( నేషనల్ మీన్స్ కం మెరిట్ మెరిట్ స్కాలర్షిప్ టెస్ట్)లో కూడా విద్యార్థిని నేత్విక అర్హత పొందింది. అలాగే నేత్విక సోదరుడు గ్రేశ్వంత్ 2022లో 541 ర్యాంక్ సాధించి తమిళనాడులోని శ్రీ పెరంబుదూరులో ఉన్న శ్రీ మహర్షి ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ స్కూల్లో సీటు పొంది చదువుకుంటున్నాడు. అన్నా చెల్లెలు ఇద్దరు అటు ఎన్ఎంఎంఎస్‌లోను, ఇటు శ్రేష్టలోను ప్రతిభ కనబరచడం విశేషం. దాంతో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందిస్తున్నారు.



## నెలబల్లిలో అగ్నిగుండం వేడుకలు

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని నెలుబల్లి గ్రామంలో రుక్మిణి సమేత పాండురంగ స్వామి స్వామి ఆనంద అగ్నిగుండ మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామం లోని భక్తులు 9 స్నానాలు ఆచరించి కంకణం కట్టుకొని అగ్నిగుండ ప్రవేశం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన మండల పరిషత్ అధ్యక్షులు పోలంరెడ్డి శేఖర్ రెడ్డి ని గ్రామస్తులు శాలువాతో సత్కరించారు. ఎంపిపి పోలంరెడ్డి శేఖర్ రెడ్డి వారి సతీమణి మాజీ ఎంపిటిసి సభ్యులు పోలంరెడ్డి శ్రీదేవి ఇద్దరూ కలిసి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. కమ్మతొట్టి తిరుపాల్ భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్ర మంలో గ్రామస్తులు గెడి కర్రెయ్య, అత్తివరం రమణయ్య, నెలుబల్లి బాలరాజు,నెలుబల్లి నాగరాజు, బాలరాజు, పిన్నాబత్తిన దామోదర్, వెంకటయ్య, వెంకటాచలపతి పాల్గొన్నారు.

## సీఎం హెూదాలో చంద్రబాబు నాయుడు శాసనసభలో ప్రమాణ స్వీకారం

### తెదేపా మండల అధ్యక్షు ఎ.యం.రంగనాథ్, ఆధ్వర్యంలో సంబరాలు



**వి.కోట, మేజర్‌న్యూస్:** వి.కోట మండలంలో శుక్రవారం జరిగినటువంటి ముఖ్యమంత్రి హెూదాలో చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా వి.కోట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రంగనాథ్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ సర్కిల్ నందు దివంగత నేత ఎన్టీ రామారావు విగ్ర హానికి పూలమాలవేసి అనంతరం బాణ సంచా పేలుచుతూ మిఠాయిలు పంచిపెట్టు ఆనంద వ్యక్తం చేశారు. తెదేపా మండల అధ్య క్షుడు రంగనాథ్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అపోజిషన్‌లో ఉన్నప్పుడు అసెంబ్లీలో జరిగినటువంటి పరిణామాలు ఎన్నో అవమానాలు భరించి అసెంబ్లీ నుంచి వెళ్లిపోయి నేను ముఖ్యమంత్రి అయిన తర్వాతే అసెంబ్లీలో అడుగుపెడతానని శబ్దం చేసి ఈరోజు ముఖ్యమంత్రి అయిన తర్వాత అసెంబ్లీలో అడుగు పెడుతూ ప్రమాణ స్వీకారం చేశారని పార్టీ నాయకు లు ఆనంద వ్యక్తం చేశారని అన్నారు. అదేవిధంగా పలమనేరు నియోజకవర్గం తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థిగా అమర్నాథ్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్ర మంలో మాజీ మార్కెట్ చైర్మన్ రామచంద్ర నాయుడు, రాంబాబు నాయుడు, మాజీ జెడ్పిటిసి చౌడప్ప, మాజీ ఎంపీటీసీ నారాయణస్వామి, శబరిష్, జనసేన నాయకుడు పొట్టు భాస్కర్, నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని సంబరాలు చేసుకున్నారు.

## పాలూరు పంచాయతీలో మౌలిక సదుపాయాలు

### జిల్లా పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి, పాలూరు మాజీ సర్పంచ్ మోహన్‌రాజ్



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు మండలం పాలూరు గ్రామ పంచాయతీ సచివాల యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలను పంచా యతీ కార్యాలయం నందు పెట్టి సచివాలయ కార్యదర్శి, సిబ్బంది, గ్రామపంచాయతీ, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు ఆధ్వర్యంలో చిత్ర పటాలు ఉంచారు. అనంతరం పంచా యతీ సిబ్బంది నాయకులకు స్వీట్స్ పంచిపెట్టారు. తదనంతరం మోహన్‌రాజ్ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లో తీసుకొని ప్రతి ఒక్కరు ప్రజలకు వివరించాలని, పంచాయ తీలోని సమస్యలు గురించి చర్చించారు. పంచాయతీలోని పాలూరు గ్రామంలో త్రాగునీటి సమస్య, పాలంతోపు గ్రామంలోని తాగునీటి బోరుకు మోటర్ బిగించుట గురించి, పంచాయతీలో అర్హులు అయినా వారికి పింఛన్ మంజూరు చేయవలసిందిగా. పంచాయతీ సెక్రెటరీ తెలియజేయడమైనది.

ఈ కార్యక్రమంలో పాలూరు మాజీ సర్పంచ్ మోహన్ రాజ్, పంచాయతీ కార్యదర్శి మౌనిక, హనుమంతు నాయుడు మల్లేష్ నాయుడు చిత్తూరు మండల మహిళా అధ్యక్షురాలు రేవతి, బాబు నాయుడు. కేశవ, రుక్మాంధ శెట్టి, వెంకటేశులు, బాబు, వినోద్, చెన్నయ్య కార్తవరాయన్. పుష్ప, ఉషారాణి, చంద్రమ్మ, శాంతమ్మ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## శుభాకాంక్షలు తెలిపిన అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు : కోలా ఆనంద్



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గం అన్ని వర్గాల ప్రజలు ప్రధానంగా బిజెపి శ్రేణులు నామీద ప్రేమాభి మానంతో జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతిఒక్కరికీ కోలా ఆనంద్, రాష్ట్ర సెక్రెటరీ కృతజ్ఞతలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర సెక్రటరీ, అసెంబ్లీ కన్వీనర్ కోలా ఆనంద్, ఆయన మీద ప్రేమాభిమానాలతో జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా కృతజ్ఞతాభినందనలు తెలియజేశారు. నా పుట్టినరోజు జూన్ 20న పురస్కరించుకుని గత నాలుగు రోజులుగా శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిధిలో కాకుండా ఇతర ప్రాంతాల్లో కూడా పేదలకు అవసరమైన నిత్యావసర సరుకులు, పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు విద్యాసామగ్రి, మహిళలకు, వృద్ధులకు బట్టలు, చీరలు, వాడవాడలా నిరుపేదలకు అన్నదానా లు, కార్మికులకు బెడ్డు సీట్లు తదితర సామగ్రిని ఇతరణ చేసిన, అంగరంగ వైభవంగా పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించి, సన్మానించి, అనూహ్యంగా శుభాకాంక్షలు తెలిపి, కోలా హలంగా పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇక పుట్టినరోజున సోషల్ మీడియా ద్వారా ప్రచార సాధనాలు, చరవాణి ద్వారా కరపత్రాలు, గోడపత్రికలు, హెూర్డింగ్స్ రూపంలో హంగా మాగా విషెస్‌లను ప్రత్యక్షంగా, పరోక్షంగా తెలియజేసిన నాయకు లకు, కార్యకర్తలకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు, ప్రత్యేకం గా మీడియా మిత్రులకు, నానిండు హృదయంతో అందరికీ పేరు పేరునా ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేస్తూ నేను ఎల్లప్పుడూ మీ అందరికోసం, నీ సేవా కోసం అందుబాటులో ఉంటానని కోలా ఆనంద్ తెలిపారు.

## కోటలో టీడీపీ నేతల విజయోత్సవ ర్యాలీ

**కోట (వాకాడు), మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ శాసన సభలో శుక్రవారం గూడూరు ఎమ్మెల్యేగా డాక్టర్ పాశం సునీల్ కుమార్ ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా పాశం సునీల్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలియ జేస్తూ తెలుగుదేశం పార్టీనాయకులు, కార్య కర్తలు కోట పట్టణంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. కోట మండల టీడీపీ అధ్యక్షుడు మద్దాలి సర్వోత్తమ్ రెడ్డి ఆధ్వర్యంలో కోట మండల తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి విజయోత్సవ ర్యాలీని నిర్వహించారు. కోట పట్టణంలోని నల్లపరెడ్డి గోపాల్ రెడ్డి విగ్రహం వద్దనుండి గాంధీ బొమ్మ సెంటర్ వద్ద వరకు బాణా సంచా వేడుకలతో విజయోత్సవ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి పార్లమెంటు టిడిపి మైనారిటీ నాయకులు షేక్ జలీల్ అహ్మద్, మండల టీడీపీ అధ్యక్షుడు మద్దాలి సర్వోత్తమ రెడ్డిలు మాట్లాడుతూ కోట మండలంలోని తెలుగు దేశం పార్టీ నాయకులందరూ పాశం సునీల్ కుమార్ గెలుపుకు ఎంతో కృషి చేశా న్నారు. గూడూరు నియోజకవర్గంలో తెలుగు దేశం పార్టీకి అత్యధిక మెజారిటీని తెచ్చిం దన్నారు. సైకో పోవాలి,సైకిల్ రావాలని, రాక్షస పాలన పోవాలని కోరుకున్న ప్రజలు వారి ఓటు ద్వారా నిర్ణయాన్ని నిర్దేశించార న్నారు. కోట మండల ప్రజలకు ఎటువంటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ సహకారంతో కోట మండలాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తామన్నారు. ఈ కార్యక్రమం లో తిరుపతి పార్లమెంట్ మైనార్టీ సెల్ కార్యదర్శి షేక్ జలీల్ అహ్మద్, నెల్లూరు మోహన్ రెడ్డి, కోకర్ల మధు యాదవ్, గండవవరం శుష్మా రెడ్డి,తూపిలి రాదయ్య, మర్రి పోలయ్య, కందల బాలకృష్ణయ్య యాదవ్, ఎంపీటీసీలు షేక్ షంషుద్దీన్, దారా సురేష్, తిరుమూరు మురళి, జరుగుమల్లి కోటేశ్వరరావు,మర్రి అనిల్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# శ్రీసిటీని సందర్శించిన తిరుపతి ఎస్పీ

**శ్రీసిటీ, మేజర్‌న్యూస్:** శ్రీసిటీని తిరుపతి ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు గురువారం సాయంత్రం సందర్శించారు. మొట్టమొదటిసారిగా శ్రీసిటీకి విచ్చేసిన ఆయనకు శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి సాదర స్వాగతం పలికి, శ్రీసిటీ ప్రగతి, ప్రత్యేకతలతో పాటు ఇక్కడ అనుసరిస్తున్న భద్రతా విధానాలను వివరించారు.శ్రీసిటీ ప్రాంతం ఆంధ్రప్రదేశ్-తమిళనాడు సరిహద్దులో ఉన్నందున, డ్రగ్స్ రవాణా,అక్రమ మద్యం తరలింపు, స్మగ్లింగ్ వంటి సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు ఇక్కడ ఆస్కారం ఉందంటూ డాక్టర్ సన్నారెడ్డి ఎస్పీకి వివరించారు. ముఖ్యంగా మహిళా ఉద్యోగులు, విద్యార్థులు, విదేశీ ప్రతినిధులు అధిక సంఖ్యలో ఉన్న శ్రీసిటీలో శాంతియుత వాతావరణం నెలకొల్పేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు.అనంతరం ఎస్పీ శ్రీసిటీ పరిసరాలను చుట్టిచూశారు. స్థానిక పోలీస్ స్టేషన్‌ను సందర్శించి శాంతిభద్రతలపై సమీక్షించారు. శ్రీసిటీ డీఎస్పీ జివిఎస్ పైడేశ్వరరావు, సీఐ భాస్కర్, ఎస్ఐ శ్రీకాంత్, శ్రీసిటీ సెక్యూరిటీ విభాగం జనరల్ మేనేజర్ రమేష్ తదితరులు ఎస్పీ వెంట పర్యటనలో పాల్గొన్నారు.



## ఎన్టీఆర్ విగ్రహానికి ఘన నివాళులు



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** కూటమి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేస్తున్న సందర్భంగా స్థానిక టౌన్ క్లబ్ కోడలి నందు ఎన్టీఆర్ విగ్రహానికి నివాళు లర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులు సత్తు మధుసూదన్ యాదవ్ ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గత అసెంబ్లీ సమావేశాల నందు ఈ కౌరవ సభలో నేను ఉండనని మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిచి ఈ గౌరవ సభలో అడుగుపెడతానని ప్రతిజ్ఞ చేసిన విషయాన్ని. సత్తు మధుసూదన్ యాదవ్ గుర్తు చేశారు. అలాగే మొట్టమొదటి అసెంబ్లీ సమావేశంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు కి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్‌కి తిరుపతి శాసనసభ్యులు ఆరని శ్రీనివాసులుకి అడుగుపెడుతున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని తెలిపారు .అంతేకాకుండా ఐదు కోట్ల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్లో సుపరిపాలిన, సంక్షేమ అభివృద్ధి పాలను ప్రజలందరూ చూస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బాలరాజులు ,లోకనాథం యాదవ్, రామచంద్రారెడ్డి ,సురేష్ ,వాసు అంజి తదితరులు పాల్గొన్నారు.

## జీడీ నెల్లూరు ఎమ్మెల్యేగా థామస్ ప్రమాణ స్వీకారం



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** గంగాధర్ నెల్లూరు శాసనసభ్యులుగా డాక్టర్ వివిఎం థామస్ అసెంబ్లీ సమావేశాల్లో శుక్రవారంప్రమాణ స్వీకారం చేశారు. థామస్ అనే నేను ఉచ్చరణతో ప్రమాణ స్వీకారం చేయడం పట్ల గంగాధర నెల్లూరు నియోజకవర్గంలోని ప్రజలు హర్షాలను వ్యక్తం చేశారు గత 20 సంవత్సరాలు తర్వాత అసెంబ్లీలో తెలుగుదేశం పార్టీ తరపున ప్రమాణ స్వీకారం చేసిన తొలి శాసనసభ్యులుగా డాక్టర్ వి ఎం థామస్ నిలిచారు.

## కలికిరి మురళీ మోహన్ అనునేను



**ఐరాల, మేజర్ న్యూస్:** అమరావతి శాసన సభలో శుక్రవారం నిర్వహించిన శాసన సభ్యులు ప్రమాణ స్వీకారంలో కలికిరి మురళీ మోహన్ అను నేను పూతలపట్టు అసంబ్లీ నియోజకవర్గానికి శాసన సభ్యులుగా ఎన్నికైనందున శాసనం ద్వారా నియమితమైనా భారత రాజ్యాంగంపట్ల నిజమైన విశ్వాసం విధేయత చూపతానని భారతదేశ సారా భౌమా ధికారాన్ని సమగ్రతను కాపాడతానని నేను స్వీకరించబోయే కర్తవ్యాన్ని శ్రద్ధ శక్తులతో స్వీకరిస్తున్నాని దైవసాక్షి గా ప్రమాణం చేస్తున్నాను.(2.) ఆంధ్రప్రదేశ్ శాసన సభ్యుడుగా ఎన్నికైనా కలికిరి మురళీ మోహన్ అనునేను సభానీమాలకు కట్టుబడి ఉంటానని వాటిని అనుసరిస్తానని సాంప్రదాయాలను గౌరవిస్తానని దైవ సాక్షిగా ప్రమాణం చేస్తున్నాను అని ప్రమాణ స్వీకారం చేశారు.

# ఘనంగా ముగిసిన అంతర్జాతీయ యోగా సదస్సు




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జాతీయ సంస్కృతి విశ్వవిద్యాలయంలో రెండు రోజులు పాటు జరిగిన అంతర్జాతీయ యోగా దినోత్సవం సదస్సు శుక్రవారం రంజాన్ ముఖర్జీ ఆడిటోరియంలో ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీవేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్, ప్రొఫెసర్ రాణి సదాశివమూర్తి విచ్చేసి అంతర్జాతీయ యోగ సదస్సును ఉద్దేశించి ప్రసంగించారు. యోగ శాస్త్రం అనేది మనకు లభించిన గొప్ప సంపదని, ఆ యోగ శాస్త్రంలో ఉన్న గొప్ప విషయాలను యోగ పదం పరమార్థాన్ని వివరించారు. యోగం బహువిధ మార్గాలను భగవద్గీతలో వివరించారు. విశిష్ట అతిథి సిమ్స్ డైరెక్టర్ ప్రొ.ఆర్.వి.కుమార్ మాట్లాడుతూ యోగ సాధనతో అనేక రోగాలు నివారించవచ్చని, సమాజంలో ఉన్న రుగ్మతను రూపుమాపడానికి యోగశాస్త్రం ఒక ఆయుధమని వివరించారు. అప్లికేషన్ ఇన్ లైఫ్ స్టైల్" అదే యోగ అని వివరించారు. అందరికీ అంతర్జాతీయ యోగ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళా వర్సిటీ విసి భారతి మాట్లాడుతూ అష్టాంగ యోగము దాని లాభాలు ఈ అంతర్జాతీయ యోగ దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. ఎస్వి ఆయుర్వేద కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ డాక్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ యోగశాస్త్రం ఆయుర్వేద శాస్త్రం ఈ రెండు కూడా అన్యోన్య భావాన్ని కలిగించేదని వివరించారు. అటువంటి గొప్ప యోగ శాస్త్రాన్ని ప్రజలందరూ, విద్యార్థులందరూ అనుసరిస్తూ వారి జీవనాన్ని ఆరోగ్యంగా, ఆనందమయంగా ఉండేలా ముందుకు సాగాలని సూచించారు. స్విమ్స్ హెచ్.ఓ.డి డాక్టర్ అల్లాడి మోహన్ మాట్లాడుతూ యోగ ద్వారానే ఫిట్నెస్ సంపాదించడం జరుగుతుందని, యోగాతో శరీరం మాత్రమే ఫిట్నెస్ గా ఉంచడం కాకుండా, మనసును కూడా ఫిట్నెస్ గా ఉంటేనే ఫిట్నెస్ అనే పదానికి సంపూర్ణ అర్థం వస్తుందన్నారు. కనుక యోగాభ్యాసం ద్వారా మాత్రమే మనం చక్కటి ఫిట్నెస్ సంపాదించడం జరుగుతుందని ఆయన వివరించారు. అందరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ కలిగి యోగ సాధన చేస్తూ ముందుకు వెళ్లాలని వివరించారు. అనంతరం సభాధ్యక్షులు విశ్వవిద్యాలయం విసి ప్రొఫెసర్ జివిఎస్‌ఆర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ గత రెండు రోజులుగా యోగ శాస్త్రం పైన, యోగాలో ఉన్న విశేషమైన అంశాలను సదస్సులో తెలియజేశారని, ఇందులో భాగంగానే నేడు పతంజలి మహర్షి పూజను విద్యార్థులు, ఉద్యోగుల ద్వారా యోగాసనాలు ఇండోర్ స్టేడియం నిర్వహించామని చెప్పారు. యోగాని అందరికీ ప్రచారం చేయాలనే ఉద్దేశంతో ర్యాలీని చేపట్టామన్నారు. ఈ అంతర్జాతీయ సదస్సులో పాల్గొన్న వివిధ దేశాల ప్రతినిధులకు పరిశోధన పత్రాలను సమర్పించామని వారందరికీ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంతటికి సంయోజకులుగా సాంఖ్య విభాగం అధ్యక్షురాలు డాక్టర్ డి.జ్యోతి యోగ విజ్ఞానం విభాగ అధ్యక్షులు డాక్టర్ ఆర్ లక్ష్మీనారాయణ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయంలోని విభిన్న విభాగాల అధ్యాపకులు, రీసెర్చ్ కాలర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీసిటీని సందర్శించిన రాష్ట్ర సిఐఐ సభ్యుల బృందం

**- పరిశ్రమలలో నూతన సాంకేతిక నైపుణ్యాలపై అధ్యయనం**

**శ్రీసిటీ, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ విజయవాడ జోన్ కు చెందిన 16 మంది భారత పరిశ్రమల సమాఖ్య (సిఐఐ) సభ్యుల బృందం రెండు రోజులు (గురువారం, శుక్రవారం) శ్రీసిటీని సందర్శించి,ఇక్కడ తయారీ పరిశ్రమలలోని సాంకేతిక నైపుణ్యాలను అధ్యయనం చేశారు.శ్రీసిటీ వైస్ ప్రెసిడెంట్ (కస్టమర్ రిలేషన్స్) సి.రమేష్ కుమార్ వారికి సాదర స్వాగతం పలికి,శ్రీసిటీ ప్రగతి,ప్రత్యేకతలతో పాటు 'మేక్ ఇన్ ఇండియా' చొరవతో శ్రీసిటీ దేశంలోని ప్రధాన పారిశ్రామిక పార్కులలో ఒకటిగా ఎలా మారిందో వివరించారు. శ్రీసిటీలోని కొన్ని ప్రముఖ పరిశ్రమలు అమలు చేసే ఉత్తమ పద్ధతులను,సాంకేతిక నైపుణ్యాలను నేర్చుకోవడం,అధ్యయనం చేయడం ప్రధాన లక్ష్యంగా సిఐఐ బృంద సభ్యుల పర్యటన సాగింది. ఇందులో భాగంగా హావెల్స్,ఆల్బమ్, డైకీ అల్యూమినియం,డానీలీ పరిశ్రమలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక చర్చా కార్యక్రమాల్లో పాల్గొని సంబంధిత కంపెనీల సాంకేతిక నైపుణ్యాలు,తయారీ విధానాలను తెలుసుకున్నారు.ఈ బృందానికి సీఐఐ విజయవాడ జోన్ చైర్మన్ డివి రవీంద్రనాథ్, వైస్ చైర్మన్ డాక్టర్ వి.నాగలక్ష్మి నాయకత్వం వహించారు. రాష్ట్రంలో సిఐఐ సభ్యత్యం కలిగిన వివిధ తయారీ పరిశ్రమలకు చెందిన అధికారులు ఈ పర్యటనలో పాల్గొన్నారు. చర్చల సందర్భంగా ఎంతో ఆసక్తిగా పలు ప్రశ్నలడిగి వారు తమ సందేహాలు నివృత్తి చేసుకున్నారు.



## బోయకొండలో ఘనంగా చండీహోమం



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన బోయకొండ గంగమ్మ దేవస్థానం నందు పౌర్ణమి సందర్భంగా చండీ హోమం నిర్వహించారు భక్తి శ్రద్ధలతో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం కార్యనిర్వాహణాధికారి చంద్రమౌళి ఆద్వర్యం లో జరిగింది,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు చండీహోమం మహిమ ను వివరిస్తూ...చండీహోమం కేవలం ఒక వర్ణం కో ఒక వర్గం కో మాత్రమే కాదు.. అన్ని వర్ణాల వారికి సంబంధించినది. లక్ష్మీ, సరస్వతీ, కాళికాదేవి.. ఈ ముగ్గరు శక్తుల కలయికతో ఏర్పడినదే మహాచండీ.. ఈమె హోమం చేయడంవల్ల సమస్త బాధలు నివారణమవుతాయి.వ్యాపారాలు వృద్ధి చెందుతాయి, శత్రువులు నశిస్తారని, పరప్రయోగాలతో బాధపడేవారు. తరచుగా కుటుంబంలో మరణాలు సంభవిస్తున్నవారు, అకారణంగా కోర్టు కేసులలో ఇరుక్కుంటున్నవారు, ఇంకేమైనా ఇతరత్రా సమస్యలతో బాధపడతున్నవారు చండీహోమాన్ని చేయించుకోవడం వల్ల చండీమాత అనుగ్రహంతో త్వరితగతిని, వాటి నుండి బయటపడతారని.లోక రక్షకులైన అమ్మవారి స్వరూపాల్లో చండీ ఒకటి. లోక కల్యాణం కోసం, విశేష కార్యసిద్ధి కోసం, సకల చరాచర జగత్తు సృష్టికి, స్థితికి, లయకు మూల కారణమైన జగన్మాతను ఆరాధించడం అనాదిగా వస్తోందని. ఆదితత్వాన్ని నేత్రమూర్తిగా భావించి చేసే ప్రకృతి ఉపాసనే శ్రీవిద్య, అది లలితా పారాయణం, చండీ పారాయణం ..అని రెండు రకాలు. బ్రహ్మాండ పురాణం, దేవీ భాగవతం, లలితాదేవి మహిమలను చెబితే, మార్కండేయ పురాణం చండీ మహత్యాన్ని వివరిస్తుందని అర్చకులు భక్తులకు తెలియజేశారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటం ఆవిష్కరణ

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాన్ని గంగాధర నెల్లూరు నియోజకవర్గ టిఎన్టియుసి అధ్యక్షుడు గాలి బాబు నాయుడు ఆవిష్కరించారు. శుక్రవారం నల్లవెంగనపల్లి సచివాలయంలో పవన్ కళ్యాణ్ చిత్రపటాన్ని టిడిపి నేతలతో కలిసి ఆవిష్కరించారు. రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల కలయికతో రాష్ట్రం ఎంతో పురోభివృద్ధిని సాధిస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా క్రిస్టియన్ సెల్ ప్రధాన కార్యదర్శి రజనీకాంత్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు వరప్రసాద్, మండల ఉపాధ్యక్షుడు కుమార్, గ్రామ కమిటీ అధ్యక్షుడు దద్దాల బాబు నాయుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# శాసన సభలో ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారం



**చిత్తూరుఅర్బన్ మేజర్‌న్యూస్:** ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రిగా నాలుగవ పర్యాయం బాధ్యతలు చేపట్టిన నారా చంద్ర బాబు నాయుడుకు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యా ణ్‌కు జిల్లా అధ్యక్షులు సిఆర్ రాజన్, జిల్లా ప్రధాన కార్య దర్శి కోదండ యాదవ్, కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్ చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యవర్గ కమిటీ శుక్రవారం ఒక ప్రకటన ద్వారా శుభాకాంక్షలు తెలిపారు.

**పులివర్తి నాని ప్రమాణస్వీకారం**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం అయ్యాయి.. ఈ సమావేశాల్లో మొదట ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో ఎమ్మెల్యేలుగా ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రొటెం స్పీకర్ గోరంట్ల బుచ్చయ్య చౌదరి.. అనంతరం మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రమాణస్వీ కారం చేశారు. ఈ క్రమంలో తిరుపతి జిల్లా, చంద్రగిరి నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేగా పులివర్తి నాని చేత ప్రొటెం స్పీకర్ గోరంట్ల బుచ్చయ్య చౌదరి ప్రమాణ స్వీకారం చేయించారు. చంద్రగిరి నియోజకవర్గం నుంచి 30 ఏళ్ల తర్వాత తెలుగుదేశం పార్టీ తరపున పులివర్తి నాని అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహిస్తుండడంతో సర్వత్ర ప్రశంసలు అందుకున్నారు.

**పులివర్తి నాని అనే నేను...** శాసనసభ సభ్యుడిగా ఎన్నికైనందున శాసనం ద్వారా నిర్మితమైన, భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం, విధేయత చూపుతానని, భారత దేశ సార్వభౌమాధికారాన్ని



సమగ్రతను కాపాడుతానని, నేను స్వీకరించబోయే కర్తవ్యాన్ని శ్రద్దశక్తులతో నిర్వహిస్తానని దైవ సాక్షిగా ప్రమాణం చేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభ్యుడైన పులివర్తి నాని అనే నేను సభా నియమాలకు కట్టుబడి ఉంటానని, వాటిని అనుసరిస్తానని, సభా మర్యాదలను పాటిస్తానని, సంప్రదాయాలను గౌరవిస్తానని, దైవ సాక్షిగా ప్రమాణం చేస్తున్నాను.

**నెలవల విజయ శ్రీ ప్రమాణ స్వీకారం**

**నాయుడుపేట మేజర్‌న్యూస్:** ఏపీ అసెంబ్లీలో తొలిసారిగా మహిళా శాసన సభ్యురాలుగా డాక్టర్ నెలవల విజయశ్రీ ప్రమాణ స్వీకారం చేశారు. నెలవల విజయశ్రీ అనే నేను శాసనసభ సభ్యురాలు గా ఎన్నికై నందున శాసనం ద్వారా నిర్మితమైన భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం, విధేయత చూపుతానని, భారతదేశ సార్వభౌమాధికారాన్ని, సమగ్రతను కాపాడతా నని, నేను స్వీకరించబోయే కర్తవ్యాన్ని శ్రద్ధాశక్తులతో నిర్వహిస్తానని దైవసాక్షిగా ప్రమాణం చేస్తున్నాను అంటూ నెలవల విజయశ్రీ ప్రమాణ స్వీకారం చేశారు. నెలవల విజయ శ్రీ ప్రమాణ స్వీకారాన్ని టీవీల ద్వారా వీక్షించిన సూళ్లూరుపేట నియోజకవర్గ వ్యాప్త తెలుగుదేశం పార్టీ అభిమానులు సందడి చేసుకున్నారు.



**బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి ప్రమాణ స్వీకారం**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం శాసన సభ్యులుగా బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అసెంబ్లీలో ప్రమాణం చేశారు. ప్రమాణం చేసిన వెంటనే ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు. ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేష్. శాసనసభ తాత్కాలిక స్పీకర్ గోరంట్ల బుచ్చ య్య చౌదరిలకు కుతజ్ఞతలు తెలిపారు. సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గం అభివృద్ధికి కంకణబద్ధులై అన్ని వర్గాల ప్రజలకు అందు బాటులో ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు రాజకీ యాలకు. పార్టీలకు అధికంగా అందజేసి నియోజకవర్గం అభివృద్ధే ప్రధాన ధ్యేయంగా పనిచేస్తానని తెలిపారు.

**గురజాల జగన్ మోహన్ అనే నేను**

**చిత్తూరు అర్బన్ మేజర్‌న్యూస్:** 2024 సార్వత్రిక ఎన్నికలలో చిత్తూరు నియోజకవర్గం నుంచి అత్యధిక మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలుపొందిన గురజాల జగన్ మోహన్ శుక్రవారం అమరావతి లోని శాసనసభలో సభా ధ్యక్షులు బుచ్చయ్య చౌదరి ఆధ్వర్యంలో చిత్తూ_రు నియో జకవర్గ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు. అనం తరం తనకు అవకాశం కల్పించిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు కు కృతజ్ఞతలు తెలిపారు.

**ఆరణి ప్రమాణ స్వీకారం**

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యేగా ఆరణి శ్రీనివాసులు ప్రమాణం చేశారు. ప్రోటెం స్పీకర్ గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆరణి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఓం నమో వేంకటేశాయ అంటూ మొదలు పెట్టి దైవశక్షిగా ఆరణి శ్రీనివాసులు ప్రమాణం చేశారు. ప్రమాణ స్వీకారం అనంతరం పవన్ కళ్యాణ్ కు ఆరణి నమస్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచి జనసేన తరుపున పోటీ చేసి జిల్లాలోనే అత్యధిక మెజారిటీతో ఆరణి శ్రీనివాసులు గెలిచిన విషయం తెలిసిందే.









# నూతన మంత్రులతో టిడిపి నేతలు

**- శ్రీవారి ప్రసాదాలు అందజేసి ఘనంగా సత్కరించిన నరసింహ యాదవ్**

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన మంత్రులను టిడిపి నేతలు ఘనంగా సత్కరించారు. అలాగే తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గా నియమితులైన పళ్ళ శ్రీనివాస్ యాదవ్ కు తిరుపతి తెలుగుదేశం పార్టీ నేతలు ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ మేరకు విజయవాడలో శుక్రవారం తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో మంత్రి అచ్చం నాయుడు, పులుసు పార్థసారథి యాదవ్, కొల్లు రవీంద్రాలను మర్యాదపూర్వకంగా కలిసి శ్రీవారి చిత్రపటాలు, ప్రతిమలు శ్రీవారి తీర్థప్రసాదాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో అరాచక పాలన పోయి చంద్రబాబు సుపరిపాలన ప్రారంభమైందని నరసింహ యాదవ్ అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా నూతన మంత్రులు, ఎమ్మెల్యేలు రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా ముందుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బిజీ కృష్ణ యాదవ్, ఆనంద యాదవ్, యశ్వంత్ రెడ్డి, కృష్ణ యాదవ్ ఇతర నాయకులు పాల్గొన్నారు.





# ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో చారిత్రాత్మక దినం

**- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్ర కుమార్ వెంకటీల**



**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** ఇటీవల విడుదలైన సార్వత్రిక ఎన్ని కల ఫలితాలలో మెజారిటీ ప్రజల ఆమోదంతో కనీవినీ ఎరుగని రీతి లో టీడీపీ, జన సేన, బిజెపి ఎమ్మెల్యేలు విజయం సాధించి శుక్రవారం అమరావతిలోని శాసనసభలో ప్రమాణ స్వీకారం చేయడం చారి త్రాత్మకమని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్ర కుమార్ వెంక టీల అభివర్ణించారు. ఈ మేరకు ఆయన శుక్రవారం జిల్లా టిడిపి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు గత ఐదు సంవత్సరాలు వైకాపా ప్రభుత్వ పాలన లో ప్రజలు ఎంత విసిగి పోయారు అనడానికి నిదర్శనంగా 2024 సార్వత్రిక ఎన్నికలలో కూటమి ప్రభుత్వానికి మద్దతు తెలపడం ద్వారా అర్థమవుతోందని అన్నారు. శుక్రవారం శాసనసభ లోకి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్ర బాబు నాయుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి హోదాలో 163 మంది శాసన సభ్యులు వెంటరాగా మొదటి సారిగా శాసనసభ లోకి అడుగు పెట్టడం జరిగింది, ఇది శుభ సందర్భం మనం ఒకసారి గతంలోకి వెళ్తే గత శాసనసభలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్ర బాబునాయుడు ప్రతిపక్ష నాయకుడు గా ఉన్నప్పుడు అధికారపక్షం లోని వైకాపా ఎమ్మెల్యేలు ఏ విధంగా ప్రవర్తించారు మనమంతా చూ శాం, ఆరోజు అధికారం మదంతో కొంతమంది అధికారపక్ష శాసన సభ్యులు సభా నియమాలను నిబంధన ఉల్లంఘించి సభ మర్యాదను కాపాడుకుండా అసభ్యకరమైన పదాలను ఉపయోగిస్తూ ప్రతిపక్ష నాయకుడి యొక్క వ్యక్తిత్వానికి కించపరిచే విధంగా ప్రవర్తించారు, అదేవిధంగా తెలుగుదేశం పార్టీ నాయకులు ఉండేటువంటి శాసన సభ్యుల పట్ల కూడా అదే విధంగా ప్రవర్తించారు, ప్రధానంగా చంద్ర బాబు నాయుడు కుటుంబ సభ్యుల వ్యక్తిత్వాన్ని హరణం చేసే విధంగా ఆరోజు వాళ్ళు మాట్లాడడం జరిగింది, ఆ విధంగా మాట్లాడినప్పుడు చంద్రబాబునాయుడు తీవ్రంగా కలత చెంది ఆవేదంతో కన్నీళ్లు పెడితే దాన్ని కూడా అవహేళన చేసి మాట్లాడడం జరిగింది. అవన్నీ మనం చూసాం, ఇది 2021 నవంబర్ 19 వ తారీఖున జరిగిన సందర్భంలో చంద్రబాబు ఆనాటి కౌరవసభలో ఒక శబదం చేసి మళ్లీ ముఖ్యమంత్రి హోదా లోనే ఈ శాసనసభలోకి అడుగు పెడతాను, కౌరవ సభ బదలు పవిత్ర శాసన సభ ఏర్పాటు చేసిన తర్వాత సగర్వంగా లోపలికి వస్తానని చెప్పి శబదం చేసి ఆరోజు బయటికి రావడం జరిగింది, రాష్ట్ర ప్రజలంతా ఆనడు చూశారు కల్లారా చెవులారా విన్నారు, ఆరోజు ఆయన చేసిన శబ్దాన్ని గౌరవించి రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం చేసిన అరాచకాలను దుష్ట పరిపాలనను ప్రజా వ్యతిరేక నిర్ణయాలను అదేవిధంగా ఆరోజు శాసన సభలో వారు మాట్లాడినటువంటి భాష తీరు ఇవన్నీటిని గమనించిన ప్రజలు సరి అయిన నిర్ణయం తీసుకొని ఈరోజు ఎవరైతే ఆనాటి సభలో ఆ విధంగా ప్రవర్తించారో వారికి తగిన బుద్ధి చెప్పి నేడు శాసనసభలో అడుగు పెట్టే అవకాశం లేకుండాచేసినటువంటి ప్రజలందరికీ శిరసు వంచి పాదాభివందనాలు చేస్తున్నామన్నారు. నేడు వైకాపాకు 11 స్థానాలకే పరిమితం చేసి కనీసం ప్రతిపక్ష హోదా లేకుండా చేసిన రాష్ట్ర ప్రజానీకానికి తెలుగుదేశం పార్టీ తరఫున కృతజ్ఞతలు తెలియజేసుకున్నామన్నారు.




## అభిమాన నాయకుడు పాశింకు గణపర్తి ఆత్మీయ శుభాకాంక్షలు

**చిట్టమూరు మేజర్‌న్యూస్ :** తమ అభిమాన నాయకుడు, గూడూరు శాసన సభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ప్రమాణస్వీకారోత్సవం సందర్భంగా విజయవాడలో ఆయనకు ఆత్మీయ స్వాగతం, శుభాకాంక్షలు తెలియజేసినట్లు తెలుగుదేశం పార్టీ చిట్టమూరు మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు మేజర్ న్యూస్ కు తెలిపారు. శుక్రవారం ఉదయం విజయవాడలోని హెూటల్ మిడ్ సిటీలో సునీల్ కుమార్ కు ఘనంగా స్వాగతం పలికి,కేక్ కట్ చేసి స్థానిక నాయకులతో కలిసి శుభాకాంక్షలు తెలియ జేశామన్నారు. అధి నాయకుడు నారా చంద్రబాబు నాయుడుకి పుష్పగుచ్చం అందించి,శుభాకాంక్షలు తెలియజేసినట్లు కూడా తెలిపారు. ఆయనతో పాటు తిరుపతి పార్లమెంటరీ రైతు అధికార ప్రతినిధి మారంరెడ్డి జనార్ధన్ రెడ్డి,గూడూరు నియోజకవర్గ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుండు బోయిన కస్తూరయ్య, అరవపాలెం సర్పంచ్ నల్లారెడ్డి రాజేష్ రెడ్డిలు ఉన్నారు.

## రైతులకు 50 శాతం రాయితీతో జీలగలు, జనుములు సరఫరా



**చిల్లకూరు మేజర్‌న్యూస్:** చిల్లకూరు మండలం, బల్లవోలు గ్రామ రైతు భరోసా కేంద్రం నందు మండల వ్యవసాయ అధికారిని భవాని, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు దువ్వూరు కృష్ణారెడ్డి, గ్రామ ఉప సర్పంచ్ దువ్వూరు వినయ్ కుమార్‌రెడ్డి, దువ్వూరు రామిరెడ్డి దువ్వూరు వేణుగోపాల్ రెడ్డిల ఆధ్వర్యంలో రైతులకు 50% రాయితీతో జీలగలు, జనుములను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ మహిళా నాయకురాలు చెరుకూరు పద్మజ, టీడీపీ కార్యకర్తలు నరసింహులు, అంకయ్య, కొట్టు వెంకటసుబ్బయ్య, దామవరపు సుధాకర్, కొట్టు రమేష్,జోగి అంకయ్య, దామవరపు ప్రసన్న,దామవరపు వెంకీ, వాదనలా అమర్, గ్రామ రైతులు, గ్రామ వ్యవసాయ సహాయకులు షేక్ నశిఫా తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రజా ప్రస్థానం మొదలైంది



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** జనసేన అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ అసెంబ్లీకి వెళ్లి సామాన్య ప్రజానీకం తరపున తన గొంతు వినిపించాలని, పవన్ కళ్యాణ్ అను నేను' అని ప్రమాణ స్వీకారం చేయాలనేది పదేళ్ల నా కల అని, దీని కోసమే నేను ప్రజా జీవితం లోకి రావడం జరిగింది అని, జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి అంజూరు చక్రధర్ అన్నారు. ఈ సందర్భంగా అంజూరు చక్రధర్ మాట్లాడుతూ మా జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చూసి ఎంతో ఆనందంగా ఉంది. అసెంబ్లీ అనేది ఒక దేవాలయం అని, ప్రజా సమస్యలపై తమ గొంతు వినిపించాలని ఒక నియోజకవర్గ ప్రజలు తమ తరపున పోరాటానికి, ఒక వ్యక్తిని ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నుకుని జీతం ఇచ్చి అసెంబ్లీకి పంపించడం జరుగుతుంది. నియోజకవర్గ అభివృద్ధి కొరకు అంతఃకరణ శుద్ధితో ఆవ్యక్తి కృషి చేయాలని అన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం శాసన సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి హృదయపూర్వక అభినందన తెలిపారు.

## సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో చోరీ



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం స్కంద పుష్కరిణి సమీపంలో ఉన్న కుమారగిరిపై వెలసి శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఆలయంలోపల బీరువా, సీసీ కెమెరా సంబంధించి రికార్డింగ్ను హుండిలలో పగలగొట్టి నగదులు తీసుకెళ్లారు. సంఘటన స్థలానికి స్థానిక పోలీసులు, క్లూ టీం చేరుకున్నారు. దీనికి సంబంధించి పోలీసులకు ఎటువంటి ఫిర్యాదు చేయలేదు.

## ఆలయ కమిటీ తాత్కాలికమే...



**గుడిపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని గుడివంకా అడికృతిక జాతర నిర్వహణకు సంబంధిం చి ఆలయంలో 20 మంది సభ్యులతో ఆలయ తాత్కాలిక కమిటీ ఏర్పాటు చేసినట్లు మండల అధ్యక్షులు బాబు నాయుడు తెలిపారు. సమన్వయం లోపం కారణంగా కమిటీ లోని సభ్యులలో ఒక్కరైనా రామ్మూర్తి చైర్మన్ గా ఎన్నుకోవడం జరిగింది అని వార్తలు రావడం జరిగింది అని ,ఇక్కడ ఇంకా ఆలయానికి సంబంధించి ఎటువంటి కమిటీ ఏర్పాటు చేయలేదు అని, ఇప్పుడు ఎన్నుకున్న మొత్తం 20 మంది సభ్యులు ఆడికృతిక ఉత్సవాలను కలిసికట్టుగా నిర్వహించాలని ఉద్దేశంతో ఈ కమిటీని ఎన్నుకోవడం జరిగిందని ఈ 20 మంది సభ్యులు కూడా తాత్కాలికమేనని బాబు నాయుడు తెలిపారు. కమిటీలో ఉన్న సభ్యులు ఎవరు కూడా అన్యతగా భావించకుండా ఆడికృతిక ఉత్సవాలను నిర్వహించాలని ఆయన కోరారు. అదేవిధంగా గుడి వంక అభివృద్ధికి నూతన కమిటీని తొందరలోనే ఎన్నుకొని ఆలయ అభివృద్ధికి తోడ్పట్న అందిస్తామని ఆయన తెలిపారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

### యోగా నిత్య ప్రక్రియగా కొనసాగాలి : విసి భారతి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నేటి ఆధునిక యుగంలో ప్రజా ఆరోగ్యానికి తోడ్పడే యోగా నిత్య ప్రక్రియగా కొనసాగించి ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్, ప్రొఫెసర్ డి.భారతి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో 10వ ఇంటర్నేషనల్ డే ఆఫ్ యోగాను వ్యాయామ విద్య విభాగం, వెల్నెస్ సెంటర్ జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ డి.భారతి, యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్. రజిని, ప్రొఫెసర్ ఎం.విద్యావతి, ప్రొఫెసర్.జి సారా సరోజినీ ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు యోగాసనాలపై అవగాహన కల్పించి యోగాసనాలు వేశారు. విసి భారతి మాట్లాడుతూ 10వ యోగ దినోత్సవం థీమ్ యోగాని ప్రపంచానికి అందించిన ఘనత భారతదేశానికే దక్కుతుందన్నారు. యోగా ఆరోగ్యానికి చాలా ఉపయోగకరమని, యోగా వల్ల చాలా ప్రయోజనాలు కలుగుతాయిన్నారు. యోగాసనాలు వేయటం వల్ల శారీరకంగానూ మానసికంగానూ ఆరోగ్యంగా ఉండవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా వర్సిటీ హెడ్స్, బోధన, బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

### యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని నాగిరెడ్డిపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాబురెడ్డి పేర్కొన్నారు. పెద్దపంజాణి మండలం నాగిరెడ్డిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాబురెడ్డి మాట్లాడుతూ మారుతున్న జీవన విధానంలో యోగ చేయడం మానసిక ఉల్లాసాన్నిస్తుందన్నారు. యోగాతో అందరూ ఆరోగ్యవంతులుగా తయారవుతారని, యోగాతో భారతదేశం ప్రపంచానికే ఆదర్శవంతమై గురువుగా ఆవిర్భవించిందని చెప్పారు. ఈ సందర్భంగా యోగాలోని ఆసనాల ప్రాముఖ్యతను పిల్లలకు వివరించి ఆసనాలు వేసే విధానాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు యోగ అనే ఆంగ్లాక్షర రూపంలో విద్యార్థులు కూర్చొని వినూత్న అవగాహన చేశారు. ఇది చూపరులను బాగా ఆకట్టుకుంది కార్యక్రమంలో ఉపాధ్యాయులు మీనాక్షి, వాణిశ్రీ, ఆంజప్ప, రాజేష్ బాబు, గంగాధర్, మాధవన్ తదితరులు పాల్గొన్నారు.

### యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** యోగ సాధన ద్వారా పరిపూర్ణ సాధ్యము అని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ విజయులు రెడ్డి తెలియజేశారు. శుక్రవారం కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్, ఎన్సిసి, వ్యాయామ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి భారతీయ యువ మోర్చా నాయకుడు యువరాజు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా యువరాజు మాట్లాడుతూ యోగ సాధన ద్వారా మానసిక ఒత్తిడి, ఆందోళన తగ్గుతుందని తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ధనంజయ రెడ్డి మాట్లాడుతూ ప్రాచీన భారతీయ సంప్రదాయం యొక్క అమూల్యమైన బహుమతి యోగ కనుక ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా యోగ సాధన చేస్తే ఆరోగ్యకరమైన ఆనందకరమైన జీవితాన్ని అనుభవించవచ్చు అని తెలియజేశారు. అనంతరము కళాశాల వ్యాయామ శాఖ అధిపతి జోగి ప్రసాద్ విద్యార్థులతో ముఖ్యమైన ఆసనాలు, శ్వాస ప్రక్రియ, జ్ఞాన ప్రక్రియ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి విభాగ అధిపతి డాక్టర్ బాబు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బాలసుబ్రమణ్యం ఆచారి, డాక్టర్ సిఎన్ లతా, ఎస్ కార్తీక్ విద్యార్థులు పాల్గొన్నారు.

### భారతీయ విద్యావిధానంలో యోగా అంతర్భాగం చేయాలి

భారతీయ సంస్కృతి సనాతన ధర్మంలో అంతర్లీనమైఉన్న యోగాన్ని విద్యతో అనుసంధానం చేయాలని డీ.ఎం.పురం ఉన్నతపాఠశాల హెచ్.ఎం కేశవులు చేశారు. శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని మండలంలో ఉన్న అన్ని పాఠశాలల్లో ప్రభుత్వం జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల, జిల్లా విద్య శిక్షణ సంస్థ డైట్, ప్రభుత్వ ఐటిఐ ఉపాధి హామీ కూలీలు వ్యాయామ ఉపాధ్యాయులు తిరుమల రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయులు రెడ్డి, స్వరూప, ఇంచార్జ్ ప్రిన్సిపల్ సుబ్రహ్మణ్యం, ప్రధానోపాధ్యాయులు కోటేశ్వరరావు, అరుణ కుమారి, ఉపాధ్యాయులు సరస్వతి, హరిత, మాలతి, సుబ్రమణ్యం, చిన్నయ్య చెట్టి,డెల్లి బాబు, రాములు, రంజిత్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

### చిట్టమూరులో

**చిట్టమూరు మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు దువ్వూరు శరత్ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో 10వ అంతర్జా తీయ యోగాదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మండల కేంద్రమైన చిట్టమూరు గణపర్తి మార్కండేయ నాయుడు ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన సంస్కృతి, సంప్రదాయాల



యోగాసనాలు వేస్తున్న వీసీ భారతి, రిజిస్టర్ రజిని, మహిళా వర్సిటీ సిబ్బంది, విద్యార్థులు










తో పాటు జీవనశైలిలో భాగమైన యోగాకి మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత అంతర్జాతీయ స్థాయి గుర్తింపు తీసుకు వచ్చారన్న శరత్ రెడ్డి యోగా ఆవశ్యకతను గూర్చి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో భాజాపా నాయకులు వెంకటసుబ్బారెడ్డి, గోపాల్ రెడ్డి, వెంకటయ్య,భాను వర్ధన్, శ్రీ వర్ధన్, బత్తయ్య ప్రధానోపాధ్యాయులు గిరి, పాఠశాల ఉపాధ్యాయులు,సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

### శ్రీకాళహస్తిలో అంతర్జాతీయ యోగా దినోత్సవం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ జాతీయ కమిటీ సూచనల తో శ్రీ శ్రీ శుఖబ్రహ్మ ఆశ్ర మంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి, శ్రీకాళహస్తి నియోజక వర్గ అసెంబ్లీ కన్వీనర్ కోలా ఆనంద్ తన పార్టీ కార్యకర్తలుతో యోగా ప్రక్రియ చేయడమైనది. వివిధ యోగా భంగిమలలో యోగా ప్రక్రియలు పూర్తయింది. తదుపరి శ్రీ శ్రీ శుఖబ్రహ్మాశ్రమం పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ విద్యా స్వరూపానందగిరి స్వామికి పట్టువస్త్రాలు, పుష్పాలు, పూలమా లలు వేసి, పండ్లు ఇచ్చి యోగా దినోత్సవం సందర్భంగా స్వామివారిని, యోగా గురువులను కోలా ఆనంద్ ఘనంగా సత్కరించి ఆశీర్వాదం పొందారు. ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ మన భారత దేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా యోగా చేసే విధంగా జూన్ 21 తేదీని అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజుగా తీసుకొని రావడంలో మోదీ పాత్ర గణనీయమైనదని మోదీని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, శ్రీకాళహస్తి అసెంబ్లీ కన్వీనర్ కోలా ఆనంద్, జిల్లా కార్యదర్శి, అసెంబ్లీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, పట్టణ అధ్యక్షులు గరికపాటి రమేష్ బాబు, సొట్ట సుకుమార్, జీవి అమర్నాద్, కొండేటి గోపాల్, మద్దు వాసు యాదవ్, తానికొండ్ల భరత్ కుమార్ నాయుడు, కె. హరీష్ రెడ్డి, పుణ్యం ఢిల్లీ కుమార్, ప్రసాద్, ప్రతాప్, సజ్జల హరీష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**యోగాపై శిక్షణ ఇచ్చిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు:** వరదయ్యపాలెం మండలం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు పురుషోత్తం, రాష్ట్ర ఓబిసి కార్యదర్శి సిద్దులయ్య ఆధ్వర్యంలో నిర్వహించగా బీజేపీ తిరుపతి జిల్లా అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప ముఖ్య అతిథిగా యోగా గురువుగా పాల్గొని కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుదేవ్ , పసుపులేటి ఆనంద్ ,భాస్కర్ రెడ్డి సూర్యనారాయణ, నాగ ప్రసాద్, ఏడుకొండలు, యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం ప్రజా హామీలు నెరవేర్చాలి

**- టిడిపి బీసీ సెల్ రాష్ట్ర నేత శ్రీనివాసులు యాదవ్**




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎన్నికలలో ఆదరించి విజయాన్ని అందించిన ప్రజలకు కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని టిడిపి బీసీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాసులు డిమాండ్ చేశారు. శుక్రవారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా ఓట్లతో గెలుపొందిన ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తూ ప్రజాధరణ పొందాలన్నారు. ప్రతిపక్షాలపై కక్ష సాధింపు చర్యలు విస్మరించి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా యాదవ సామాజిక అభ్యున్నతికి ప్రత్యేక చర్యలు తీసుకొని వారి ఉన్నత ఎదుగుదలకు కృషి చేయాలని కోరారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ప్రమాణ స్వీకారం నిర్వహిస్తున్న చంద్రగిరి ఎమ్మెల్యే నాని, మంత్రి సత్య కుమార్ యాదవ్, శ్రీనివాసరావు యాదవ్, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కొల్లు రవీంద్ర, మంత్రి పార్థసారథి యాదవ్, వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ లకు ఈ సందర్భంగా ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## పరిశోధనా సంచాలకులుగా డాక్టర్ వి సుమతి



తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్: ప్రాంతీయ వ్యవసాయ శోధనా స్థానం సహ పరిశోధనా సంచాలకులుగా డా.ఉప్పుచెర్ల సుమతి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో పనిచేస్తున్న డాక్టర్ సి రమణ ప్రధాన శాస్త్రవేత్తగా బదిలీ అయ్యారు. దీంతో ఆమెను వ్యవసాయ పరిశోధనా స్థానం సంచాలకులుగా నియమితులయ్యారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దక్షిణ మండలం పరిధిలోని చిత్తూరు, నెల్లూరు, తిరుపతి, వై.ఎస్.ఆర్ అన్నమయ్య జిల్లాల్లోని పరిశోధనా స్థానాలు, కృషి విజ్ఞాన కేంద్రాలు, ఏరువాక కేంద్రాలు ద్వార రైతులకు అవసరమైన నూతన సాంకేతిక విజ్ఞానాన్ని పరిశోధించి వారికి చేరువయ్యే విధంగా చర్యలు తీసుకుంటానని డా.సుమతి తెలిపారు.

## అసోసియేట్ డీన్‌గా డాక్టర్ ఎంవి రమణ



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం శ్రీవెంకటేశ్వర వ్యవసాయ కళాశాల నూతన అసోసియేట్ డీన్‌గా శుక్రవారం డాక్టర్ ఎం వి రమణ బాధ్యతలు స్వీకరించారు. ఆయన శ్రీవెంకటేశ్వర వ్యవసాయ కళాశాలలో వ్యవసాయ ఇంజనీరింగ్ విభాగ అధిపతిగా ప్రొఫెసర్‌గా 30 సంవత్సరాలు సుదీర్ఘ సేవలందించారు. నూతన అసోసియేట్ డీన్ గా బాధ్యతలు స్వీకరిస్తూ కళాశాల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

## నీట్' విద్యార్థులకు న్యాయం చేయండి



**శ్రీకాళహస్తి 'మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా నీట్ విద్యార్థులకు న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వడ్లతాంగల్ బాలాజీ ప్రసాద్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఎన్టీఏ నిర్లక్ష్యం కారణంగా దేశ వ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ఇబ్బందులు పడాల్సి వస్తోందన్నారు. ఎన్టీయే నిర్లక్ష్యం కారణంగానే బీహార్‌లో నీట్-2024 ప్రశ్నాపత్రం లీక్ చేశారన్నారు. ఇందుకు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని వడ్లతాంగల్ బాలాజీప్రసాద్ రెడ్డి డిమాండ్ చేశారు. నిజాయితీగా పరీక్షలు రాసిన విద్యార్థులకు యథాతథంగా కౌన్సిలింగ్ నిర్వహించాలని ఆయన కోరారు. ఆలస్యం చేయడం వలన విద్యార్థులు ఒక విద్యాసంవత్సరం నష్టపోయే ప్రమాదముందని ఆయన అభిప్రాయపడ్డారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని నీట్-2024 విషయంలో కేంద్ర ప్రభుత్వం, దేశ అత్యున్నత న్యాయస్థానం తగు చర్యలు తీసుకోవాలని బాలాజీ ప్రసాద్ రెడ్డి కోరారు.

## నీట్ పరీక్ష రద్దు చేయాలి



**గూడూరురూరల్**

**మేజర్‌న్యూస్:** ఎన్నో అవకతవకలు జరిగిన నీట్ పరీక్షను రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు రెడ్డి డిమాండ్ చేశారు. ఇటీవల దేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన నేషనల్ ఎలిజిబుల్ ఎంట్రన్స్ టెస్ట్ పరీక్షలు అనేక అవుతావుకలు జరిగినట్లు ఆరోపణలు రావడంతో దేశవ్యాప్తంగా విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చేస్తున్నారు .ఈ క్రమంలో గూడూరు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు పంటా శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ 30 లక్షల రూపాయలకు క్వశ్చన్ పేపర్ పరీక్షలు రాసే వారికి అమ్మినట్లు ఆరోపణలు వచ్చినప్పటికీ బిజెపి ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల నిర్వహించిన నీట్ పరీక్షను రద్దు చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలను ఉదృతం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పులా చంద్ర శేఖర్ , వేమయ్య, శ్రీనివాస చారి, తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో ఆరోగ్యం పదిలం

**- విజయం పాఠశాల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ శైలజా మూర్తి**



యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు



**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** యోగాతో ఆరోగ్యాన్ని పదిలంగా ఉంచుకోవచ్చని విజయం పాఠశాల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ శైలజా మూర్తి తెలిపారు. నగరంలోని స్థానిక సుందరరాజపురం విజయం సి.బి.ఎస్. ఈ పాఠశాల నందు శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలలో విద్యార్థులు ఆసక్తిగా పాల్గొని సూక్ష్మవ్యాయామాలు, వివిధ రకాల ఆసనాలు, సూర్య నమస్కారాలు, ప్రాణాయామం, ముద్రలు మొదలగునవి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ శైలజా మూర్తి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ “యోగా అనునది మనలోని అంతర్గత శక్తి స్రవంతులను తెరిచి అతీంద్రియ కేంద్రాలకు చేర్చే ప్రక్రియ' దీనిని ప్రపంచానికి వరంగా ప్రసాదించింది మన భారతదేశం. యోగాను ప్రతి ఒక్కరూ తమ నిత్య జీవితంలో తప్పనిసరిగా భాగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం.బి.కౌసల్య, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**ఆరోగ్యం మార్గదర్శి యోగా : ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖరన్**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** యోగా ప్రాచీన భారతీయ జీవిత విధానంలో ఒక భాగమని, యోగతో శరీరానికి, మనసుకు, ఆత్మకు ఆరోగ్యం మార్గదర్శి యోగాని ఎస్వీ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చంద్రశేఖరన్ తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం సిబ్బందితో కలిసి యోగాసనాలు వేశారు. పరిపూర్ణ ఆరోగ్యకరమైన జీవితానికి యోగ ఎంతో ముఖ్యమని తెలియజేశారు. చిన్నపిల్లల విభాగాధిపతి డాక్టర్ ఏ.ఎస్. కిరీటి విన్యాసాలు ప్రారంభించి మెలకువలను నేర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్వి వైద్య కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ వాసిం అక్రమ్, డిప్యూటీ సివిల్ సర్జన్ డాక్టర్ రామాంజనేయులు, ఫిజికల్ డైరెక్టర్ శరవణన్, టైక్వాండ్ విద్యార్థులు ఎస్వి వైద్య కళాశాల పిఆర్‌ఓ వీర కిరణ్ పాల్గొన్నారు.

**ఘనంగా యోగా దినోత్సవం వేడుకలు**



**తిరుపతిఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీవెంకటేశ్వర వ్యవసాయ కళాశాలలో శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కళాశాల లోని ప్రొఫెసర్లు, విద్యార్థులు సిబ్బందితో కలిసి యోగాసనాలు వేశారు. యోగా పట్ల యోగా గురువు కే విజయ్‌కుమార్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులకు యోగ సాధన ద్వారా కలిగే అనేక లాభాలను ముఖ్యంగా శారీరక మానసిక ఆరోగ్య పెంపునకు యోగ సాధన ఏ విధంగా తోడ్పడుతుందో వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు యోగా సాధన చేస్తూ యోగా ఆసనాల పట్ల అవగాహన పొందారు.

**ప్రపంచ యోగా దినోత్సవం**



**గుడిపాల, మేజర్ న్యూస్:** మండంలో ఏఎల్ పురం ప్రాథమిక ఉన్నత పాఠశాల నందు ప్రధానోపాధ్యక్షులు కళావతి, ఉపాధ్యాయులు పాల్గొని అంతర్జాతీయ యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా బిజెపి మండల అధ్యక్షులు ధనంజయ నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధనుంజయ నాయుడు మాట్లాడుతూ యోగాతో ఒత్తిడికి దూరం. శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడుతుందని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కె సి బాబు, జిల్లా కన్వనర్ ఎ



మోహన్ నాయుడు, జిల్లా మోర్చా ఉపాధ్యక్షులు దేవరాజన్ , జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షులు చంద్ర, మండల ఉపాధ్యక్షులు ఆనంద్,మండల జనరల్ సెక్రెటరీ నిత్యానంద పిళ్ళై, మాజీ స్వచ్ భారత్ కో కన్వీనర్ దేవా, సీనియర్ నాయకులు దొరైరాజ్, మండల యూత్ అధ్యక్షులు మధు, దేవ,మండల మహిళా మోర్చ అధ్యక్షులు రమా దేవి మరియు కార్యకర్తలు ఆధ్వర్యంలో 250విద్యార్థులతో చాలా ఘనంగా యోగ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

**సిఎన్ఆర్ కళాశాలలో యోగా దినోత్సవం:** స్థానిక సీఎన్ఆర్ కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమంలో మాంటికార్లో ప్రాజెక్ట్2221 బెంగళూరు చెన్నై ఎక్స్ప్రెస్ హైవే ప్యాకేజీ ఫేస్ 1 చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ శామ్ షల్ హక్యూ, ప్రాజెక్టు మేనేజర్ రమేష్ చంద్ర చటై మాట్లాడుతూ యోగా చేయడం వలన ఎన్నో లాభాలు ఉన్నాయి అన్నారు.అనంతరం విద్యార్థులచే యోగాసనాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానాచార్యులు రామచంద్ర, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి అర్జున్, ఉపాధ్యాయురాలు సుధ, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**అంతర్జాతీయ యోగా దినోత్సవం**

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యోగా గురువు గణేష్ పాల్గొని వివిధ యోగసనాల ప్రాముఖ్యతను తెలియజేసారు.ఇందులో భాగంగా సూర్య నమ స్కారాలు, యోగాసనాలు, ప్రాణాయామం విద్యార్థులు, ఉపాధ్యాయులు చేయటం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ బి.సి నాగరాజు మాట్లాడుతూ ”యోగా వల్ల శారీరక ఆరోగ్యమే కాక, మానసిక ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని, ప్రతి రోజూ యోగా సాధన విద్యార్థులు చేయటం అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ ఎస్ భాస్కరన్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మధవన్, గంగాధర్, ఉగాదిపతులు అధ్యాపకులు పాల్గొన్నారు.

## ముచ్చివోలు పాండురంగ స్వామి సేవలో ఎమ్మెల్సీ సిపాయి

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి మండలం ముచ్చువోలు గ్రామంలో శుక్రవారం ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం శ్రీశ్రీ పాండురంగ స్వామిని దర్శించుకున్నారు. దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. శ్రీశ్రీ పాండురంగ స్వామి అగ్నిగుండ ప్రవేశ మహోత్సవం సందర్భంగా స్వామివారికి గ్రామస్తులు ప్రత్యేక అలంకరణ చేపట్టారు. గ్రామస్తుల కోరిక మేరకు ముచ్చివోలు కు వెళ్లిన సిపాయికి గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం. ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. రాఘవయ్య, యుగంధర్,ముని రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సీసీ కెమెరాలను పట్టించుకోండి..!



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పంలో గతంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు దిష్టి బొమ్మలుగా దర్శనం ఇస్తున్నాయి. ప్రధానంగా ట్రాఫిక్, దొం గతనాల నివారణ కోసం గతంలో సిఐగా పని చేసిన సిఐ రాజశేఖర్ ఆధ్వర్యంలో పట్టణంలో సుమారు 90 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ రూం ఏర్పాటు చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా సీసీ కెమెరాల నిర్వహణ లేకపోవడంతో కేబుల్ వైర్లు తెగిపోయి, కెమెరాలు పనిచేయడం లేదు. ఇకనైనా సంభందిత అధికారులు స్పందించాల్సి ఉంది.

# వైభవంగా ముగిసిన పద్మావతి అమ్మవారి తెప్పోత్సవాలు

### గరుడ వాహనంపై అమ్మవారి దర్శనం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి వార్షిక తెప్పోత్సవాలు మూడు రోజులు పాటు వైభవంగా జరిగాయి. శుక్రవారం రాత్రి పద్మావతి అమ్మవారు గరుడు వాహనంపై అధిష్టించి నాలుగు మాడవీధుల్లో విహరిస్తూ భక్తులకు దర్శనమిస్తూ అనుగ్రహించారు. ఇందులో భాగంగా ఉదయం సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొలిపి సహస్రనామార్చన, నిత్యార్చన నిర్వహించారు. మధ్యాహ్నం 3నుండిసాయంత్రం 4.30 గంటల వరకు నీరాడ మండపంలో శ్రీపద్మావతి అమ్మవారికి వేడుకగా అభిషేకం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు, చందనంలతో విశేషంగా అభిషేకం చేశారు. సాయంత్రం 6.30 గంటల నుండి తెప్పోత్సవం వైభవంగా జరిగింది. పుష్కరిణిలో తెప్పపై అమ్మవారు ఏడు చుట్లు తిరిగి భక్తులను కటాక్షించారు. అనంతరం పద్మావతి అమ్మవారు గరుడ వాహనాన్ని అధిష్టించి ఆలయ నాలుగు మాడవీధుల్లో విహరించి భక్తులను అనుగ్రహించారు. ఈ కార్యక్రమంలో జేఈవో వీరబ్రహ్మం, ఆలయ అర్చకులు బాబుస్వామి, సూపరిండెంట్ శేషగిరి, టెంపుల్ ఇన్స్పెక్టర్లు సుభాష్, గణేష్, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.







# శ్రీవారి ఆలయంలో ముగిసిన జ్యేష్టాభిషేకం

### స్వర్ణ కవచంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామి

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి ఆలయంలో మూడు రోజుల పాటు జరిగిన జ్యేష్టాభిషేకం శుక్రవారం ఘనంగా ముగిసింది. చివరిరోజు ఉభయ దేవేరులతో కలిసి మలయప్ప స్వామివారు బంగారు కవచంలో పునర్దర్శనమిచ్చారు. మళ్లీ జ్యేష్టాభిషేకం వరకు సంవత్సరం పొడవునా స్వామి, అమ్మవార్లు ఈ బంగారు కవచంతో ఉంటారు. ఉదయం మలయప్పస్వామివారు ఉభయనాంచారులతో కలిసి శ్రీవారి ఆలయంలోని సంపంగి ప్రాకారానికి వేంచేపు చేశారు. ఆలయ అర్చకులు, వేదపారాయణదారులు శాస్త్రోక్తంగా మహాశాంతిహోమం నిర్వహించారు. మలయప్ప స్వామివారికి, దేవేరులకు శతకలశ తిరుమంజనం చేపట్టారు. అనంతరం స్వర్ణ కవచాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం శ్రీదేవి భూదేవి సమేత మలయప్పస్వామివారికి స్వర్ణ కవచ సమర్పణ వేడుకగా జరిగింది. సహస్రదీపాలంకరణ సేవ అనంతరం స్వామి, అమ్మవార్లు ఆలయ నాలుగు మాడ వీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్ స్వామి, జేఈవో వీరబ్రహ్మం, ఇతర అధికారులు పాల్గొన్నారు.





# నేటి దినపత్రిక సూర్య ఫోటోగ్రాఫర్ ప్రవీణ్ కుమార్ సన్మానం

తిరుపతిలో ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా నేటి దినపత్రిక సూర్య ఫోటోగ్రాఫర్ ప్రవీణ్ కుమార్ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి యోగ గురువులు కైలాష్ కృష్ణ జగన్నాథం చంద్రమౌళి తేజ రోహిత్ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



# నాణ్యమైన నెయ్యితో
# శ్రీవారి లడ్డు ప్రసాదాల శాంపిల్స్ తయారు చేయండి

### పోటు కార్మికులతో టీటీడీ ఈఓ

**తిరుమల, మేజర్‌న్యూస్:** నాణ్యమైన నెయ్యి, శెనగపిండి, యాలకులు ఉపయోగించి మరింత రుచికరంగా లడ్డూల శాంపిల్స్ తయారు చేసి నాణ్యతను పరిశీలించాలని టీటీడీ ఈవో జె. శ్యామలరావు పోటు కార్మికులను ఆదేశించారు. తిరుమలలోని గోకులం విశ్రాంతి గృహంలో శుక్రవారం లడ్డూ తయారీపై జేఈవో వీరబ్రహ్మం, సివిఎస్‌వో నరసింహకిషోర్‌తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. లడ్డూ తయారీలో ఉన్న సమస్యలు, నాణ్యతా లోపంపై వస్తున్న విమర్శలకు గల కారణాలను ఈవో పోటు కార్మికులను అడిగి తెలుసుకున్నారు. పోటు కార్మికులు లడ్డూల తయారీలో వినియోగిస్తున్న శెనగపిండి, నెయ్యి, యాలకుల నాణ్యతను పెంపొందించాలని అభిప్రాయ పడ్డారు. అంతే కాకుండా పనిభారం పెరిగిపోవడంతో అదనపు సిబ్బందిని తదనుగుణంగా నియమించాలని వారు ఈఓకు విన్నవించారు. అన్ని ముడి సరుకులను టెండర్ల ద్వారా సేకరిస్తున్నామని, తక్కువ ధరకు తెలిపిన వారి వద్దనుండి కొనుగోలు చేస్తామని సంబంధిత అధికారులు ఈఓకు వివరించారు. అధికారులు, పోటు కార్మికుల సలహాలు, సూచనలు విన్న తరువాత, ఈవో మాట్లాడుతూ అత్యంత నాణ్యమైన నెయ్యి, ఇతర పదార్థాలను ఉపయోగించి రుచికరమైన లడ్డూల నమూనాలను (శాంపిల్స్) తయారు చేసి రుచి, నాణ్యతను పరిశీలించాలని కోరారు. ఈ సమావేశంలో శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, ఏఈవో (పోటు) శ్రీనివాసులు, విశ్రాంత ఏఈవోలు శ్రీనివాసన్, వసంతరావు పాల్గొన్నారు.



# గరుడ వాహనంపై ప్రసన్న వెంకటేశ్వరుడి రాజసం

### వైభవంగా శ్రీవారి లక్ష్మీకాసులహారం శోభాయాత్ర



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** అప్పలాయ గుంట ప్రసన్న వేంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్స వాల్లో శుక్రవారం రాత్రి స్వామివారు విశేషమైన గరుడ వాహనంపై భక్తులకు దర్శమిచ్చారు. బ్రహ్మోత్సవాలలో గరుడ వాహనోత్సవం అతి ముఖ్యమైనది. గరుడుని సేవాదృక్పథం, మాతృభక్తి, ప్రభుభక్తి, సత్యనిష్ఠ, నిష్కళంకత, ఉపకారగుణం సమాజానికి స్ఫూర్తిదాయకాలు. గరుడ వాహనంపై ఉన్న స్వామివారిని దర్శిస్తే మోక్షం సిద్ధిస్తుందని భక్తుల నమ్మకం. ఇందుకే గరుడసేవకు ఎనలేని విశిష్టత ఏర్పడింది. వాహన సేవలో జేఈవో వీరబ్రహ్మందంపతులు, డిఎల్ఓ వీర్రాజు, ఆలయ డెప్యూటీ ఈఓ గోవింద రాజన్, విజివో బాలిరెడ్డి, సూపరింటెండెంట్ శ్రీవాణి, కంకణ బట్టర్ సూర్యకుమార్ ఆచార్యులు, టెంపుల్ ఇనస్పెక్టర్ శివకుమార్, ఇతర అధికారులు విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

**శ్రీవారి లక్ష్మీకాసులహారం శోభాయాత్ర...**

అప్పలాయగుంట శ్రీప్రసన్న వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో గరుడ సేవ సందర్భంగా శుక్రవారం తిరుమల శ్రీవారి లక్ష్మీ కాసులహారం శోభాయాత్ర వైభవంగా జరిగింది. శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామి గరుడ సేవను పురస్కరించుకుని శుక్రవారం రాత్రి ఈ హారాన్ని స్వామివారికి అలంకరించనున్నారు. ముందుగా శ్రీవారి లక్ష్మీ కాసులహారంను శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం తిరుమల శ్రీవారి ఆలయం నుంచి అప్పలాయ గుంట శ్రీప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయానికి తీసుకొచ్చారు. అనంతరం లక్ష్మీ కాసులహారానికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రమేష్, ఇతర అధికారులు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.





జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## బొజ్జల సుధీర్ రెడ్డి ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారంతో మొదలైన గోపాలన్న పాలన

– జడ్పిటిసి డాక్టర్ కావేరి తిరుమలయ్య



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి ఎమ్మెల్యేగా బొజ్జల గోపాల కృష్ణారెడ్డి మార్కు పాలన మొదలైంది. శ్రీకాళహస్తి గుడి నుండీ మొదలు పెట్టిన ప్రక్షాళన ప్రతి గుడిసెకు మంచి పాలన అందుతుందని నియోజక వర్గ ప్రజలు నమ్ముతున్నారు అని ఏర్పేడు జెడ్పిటిసిటీ సభ్యులు డాక్టర్ కావేరి తిరుమలయ్య అన్నారు. ఆ నమ్మకంతోనే నియోజక వర్గ ప్రజలు చారిత్రాత్మక విజయాన్ని బొజ్జల గోపాలకృష్ణారెడ్డి చేసిన సేవలకు గుర్తుగా ఇచ్చారు. అంతే కాకుండా గత పది సంవత్సరాలుగా నియోజక వర్గంలో ప్రతి గడప తొక్కిన సుదీరన్నకి ప్రజలు బ్రహ్మరథం పట్టారు.ఉన్నత చదువు చదివి ప్రతి విషయము పైన పూర్తి అవగాహనతో వున్న మన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి నియాజక వర్గంలో ప్రతి వర్గము పట్ల ప్రత్యేకమైన ప్రణాళికలతో వున్నారు. యువత కోసం, రైతుల కోసం, మహిళల కోసం,ఎస్ సి, ఎస్ టి, బీసీ ల కోసం ఆయన నిర్దిష్టమైన ఆలోచనతో వున్నారు. ఆలాంటి మంచి ఆలోచనా విధానం కలిగిన మన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## నూతన విద్యా శాఖ కార్యదర్శి కోనా శశిధర్ కలిసిన ఎస్‌టియు నాయకులు



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర నూతన విద్య కార్యదర్శిగా కోన శశిధర్ ఎంపిక కావడంతో ఆయనను సెక్రటేరియట్ నందు మర్యాదపూర్వ కంగా కలసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు రాష్ట్ర అధ్యక్షులు లంకలపల్లి సాయి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి, గాజుల నాగేశ్వరరావు. తదితరులు పాల్గొన్నారు.

## అంకాల పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ డైట్ సమీపంలో వెలసిన అంకాల పరమేశ్వరి ఆలయంలో ఉదయం ఆలయంలో అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద రాహుకాలం పూజలు, కుంకుమార్చన నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు మహిళలు అర్చకులు జగదీష్ పాల్గొన్నారు.



**ద్రౌపతి ఆలయంలో ప్రత్యేక పూజలు :** కార్వేటి నగరంలో వెలిసిన ద్రౌపతి సమేత ధర్మరాజు ఆలయంలో శుక్రవారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు, రాహుకాలం పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సోమనాథ్, ప్రధాన కార్యదర్శి హరిబాబు, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యోగాతో మానసిక ప్రశాంతం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం బాబూ అగ్రహారం మున్సిపల్ ఉన్నత పాఠశాలలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్ ఆధ్వర్యంలో యోగ డే ఘనంగా నిర్వహించారు. గైడ్స్ అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ కమిషనర్ చింతలపూడి పార్వతీ యోగ డే ప్రాముఖ్యత గురించి వివరించి, విద్యార్థులతో యోగా విన్యాసాలు చేయించారు. యోగ మాస్టర్ అశోక్ బాబు విద్యార్థులకు యోగా ప్రాముఖ్యత, యోగా వల్ల ఉపయోగాలు గురించి తెలియజేసారు. యోగ వల్ల శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటారని స్కౌట్ మాస్టర్ యోగానంద విద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిస్టిక్ అసిస్టెంట్ గైడ్ కమిషనర్ చింతలపూడి పార్వతి. స్కౌట్ మాస్టర్ యోగానంద. డిస్టిక్ యూత్ చైర్మన్ షేక్ అజారుద్దీన్. ఉప్పు సుబ్రహ్మణ్యం. పాఠశాల ఉపాధ్యాయుడు అశోక్ బాబు, స్కౌట్స్, గైడ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజా మేస్త్రి జ్ఞాపకార్థం 300 మందికి అన్నదానం



**పుత్తూరు, మేజర్ న్యూస్:** ద్రౌపతిదేవి సమేత శ్రీ ధర్మరాజు గుడిలో కీర్తిశేషులు బిసి రాజా మేస్త్రి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు మాజీ మున్సిపల్ చైర్మన్ యుగంధర్ 300 మందికి అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యుగంధర్ మాట్లాడుతూ తన తండ్రి జ్ఞాపకార్థం పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషకరంగ్గా ఉందన్నారు. కార్యక్రమములో మాజీ మున్సిపల్ చైర్మన్ యుగంధర్ తో పాటు కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

# స్విమ్స్‌లో ఘనంగా యోగ దినోత్సవం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం స్విమ్స్ ఆస్పత్రి, సిద్ధ క్లినికల్ రీసెర్చ్ సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్ వి కుమార్ హాజరై మాట్లాడుతూ ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోడి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రవేశపెట్టారు. అప్పటి నుండి ప్రతి సంవత్సరం జూన్ 21వ యోగా దినోత్సవాన్ని యోగా ఫర్ సెల్ఫ్ అండ్ సొసైటీ నినాదంతో జరుపుకుంటున్నామన్నారు. ప్రతి ఒక్కరూ యోగా సాధన మన దైనందిన జీవితంలో అలవర్చుకోవడం ద్వారా శారీరక, మానసిక ఒత్తిడిని జయించి దృఢంగా ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. యోగా ఆరోగ్యానికి దివ్యౌషధం అని, అన్ని వర్గాలవారు తమ ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు, మానసిక ఒత్తిడి జయించేందుకు యోగాసనాలు ఉపయోగపడుతాయన్నారు. అనంతరం శ్రీపద్మావతి మహిళా వైద్య కళాశాల, ఫిజియోథెరపి, నర్సింగ్ అల్లైడ్ హెల్త్ సైన్స్ స్ కళాశాలలో పోస్టర్ ప్రజంటేషన్ చర్చ గోష్టిలో పాల్గొన్న విద్యార్థిని, విద్యార్థులకు 20 మందికి సర్టిఫికేట్స్ యోగా మ్యాట్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డా? అఫర్డ బిట్లా, డా? ముక్తేశ్వరయ్య డాఎం మాధవి, డా?మధుబాబు, యోగా కో–ఆర్డినేటర్ డా? శర్వాణి నర్సింగ్ కాలేజ్ ఇన్చార్జ్ ప్రిన్సిపల్ డా. స్వర్ణ పాటు సిద్ధ క్లినికల్ రీసెర్చ్ ఇన్చార్జ్. తిరుపతి యూనిట్ డా? సామ్రాజ్ సిద్ధ క్లినికల్ విభాగాధిపతి డా? తిలగమ్, సిద్ధ రీసెర్చ్ అసోసియేట్ డా. ఎస్.రాజ్యలక్ష్మి, ఫ్యాకల్టీ, ఎం.బి.బిఎస్ విద్యార్థినీలు, సిబ్బంది పాల్గొన్నారు.

**యోగా విజ్ఞానం మానవాళికి ఎంతో దోహదం**

**– స్విమ్స్ వైద్యనిపుణులు డా. అల్లాడి మోహన్**



సనాతన ధర్మంలోని ఒక భాగమైన యోగ విజ్ఞానం మానవాళికి ఎంతో దోహదపడుతుందని సిమ్స్ వైద్య నిపుణులు డాక్టర్ అల్లాడి మోహన్ స్పష్టం చేశారు. శ్రీవేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలను ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయ కులపతులు ఆచార్య రాణి సదాశివమూర్తి అధ్యక్షతన పరిపాలన భవనంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిమ్స్ వైద్య నిపుణులు డాక్టర్ అల్లాడి మోహన్, ప్రముఖ కవిత్రి అత్తలూరి విజయలక్ష్మి పాల్గొని వారు మాట్లాడారు. నేటి ఆధునిక ప్రపంచ మానవాళికి యోగ ఎంతో ఉపయోగకరమన్నారు. యోగ విజ్ఞానంలో అనేక విషయాలు సమగ్రంగా పూర్వం మన ఋషులు వేదవాంగ్మయంలో చెప్పారన్నారు. అధిక రక్తప్రసరణతో పాటు శారీరిక, మానసికమైన సంస్థ రుగ్మతుల నిర్మూలనను ఈ విజ్ఞానంలో చెప్పబడిన వివిధ యోగప్రక్రియల ద్వారా నివారణ చేసుకోవచ్చన్నారు. యోగాభ్యాసము ద్వారా మేధా సంపత్తిని, ఆధ్యాత్మిక చైతన్యాన్ని, జ్ఞానచైతన్యాన్ని పెంచుకోవచ్చని, అలాగే ఎన్నో విషయాలని మన పూర్వీకులు మనకు అందించారన్నారు. ఆ రహస్యాలను పరిశోధనలు చేసి సప్రమాణముగా నేటి సమాజానికి అందించాలని, ప్రతి ఒక్కరు నిత్యము యోగాభ్యాసాని అనుసరించాలని తెలియజేశారు. అనంతరం ఉపకులపతి సదాశివమూర్తి మాట్లాడుతూ ఈ విజ్ఞానంలో అనేక విధాలుగా ప్రాణాయామములు ఉన్నాయన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు కూడా నిత్యము భగవత్ ఆరాధనతో సమానంగా యోగమార్గాన్ని అనుసరించి నిత్యయోగి కర్మయోగి గా మారి జ్ఞానాన్ని సముపార్జన చేయాలని తెలియజేశారు. ముందుగా విశ్వవిద్యాలయ విద్యార్థులు యోగాసనములను ప్రదర్శించారు. అనంతరం యోగ అధ్యాపకులు రామనారాయణ యోగా దినోత్సవ విశిష్టతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య రాధాగోవింద త్రిపాఠి, ఎన్ఎస్ఎస్ అడిషనల్ కోఆర్డినేటర్ డా. పి నీలకంఠం, పరిశోధన విభాగం డీన్ ఆచార్య రాధేశ్యామ్, అధ్యాపకులు, విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.



**బిజెవైఎం ఆద్వర్యంలో యోగా దినోత్సవం**

**గూడూరు, మేజర్‌న్యూస్ :** భారతీయ జనతా యువమోర్చా బీజేవైఎం ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నారాయణ విద్యాసంస్థల్లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి గిద్దలూరు మనోజ్ కుమార్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ ప్రతిపాదనతో ఈరోజు అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యోగా భారత దేశంలోనే కాక ప్రపంచంలో ప్రఖ్యాతిగాంచెందుకు నరేంద్ర మోదీ కారణమని పేర్కొన్నారు. యోగా చేయడం వల్ల మన అనారోగ్యం దరిచేరదని, మనసు ఏకాగ్రత కలిగి ఉంటుందని ఆయన అన్నారు. ముఖ్య వక్తగా విచ్చేసినటువంటి ఆర్ఎస్ఎస్ కళాశాల ప్రముఖ్ మన్నూరు మల్లికార్జున మాట్లాడుతూ యోగా ఆసనాల ద్వారా మనము మన ఆరోగ్యాన్ని మంచిదారులో ఉంచడానికి ఉపయోగపడుతుందని ఎలాంటి అనారోగ్యం రాదు అని యోగా అనేది ప్రతి ఒక్కరు పెద్దలు చిన్నవాళు అందరూ చేసే ఒక మంచి ప్రక్రియని ఆయన అన్నారు. నారాయణ విద్యాసంస్థలు ప్రిన్సిపాల్ శ్రీకాంత్ మాట్లాడుతూ ఇలాంటి మంచి కార్యక్రమాలు మాకు పాఠశాలలో నిర్వహించడం చాలా అభినందనీయమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కమల్, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు చైతన్య, నారాయణ పాఠశాల ఏవో పద్మయ్య, విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

**మినీ గురుకులంలో ఘనంగా యోగా దినోత్సవం**

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** రెండవ పట్టణం లోని మినీ గురుకులంలో యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగినాయి. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా మయూరి శ్యామ్ యాదవ్ పాల్గొని ప్రసంగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనంలోనే యోగ మీద మక్కువ పెంచుకొని ప్రతిరోజూ దినచర్యగా యోగాసనాలు చేస్తూ ఆరోగ్యవంతంగా ఉండాలని ఆయన విద్యార్థినులకు పిలుపునిచ్చారు. హెడ్మాస్టర్ మేరీ ప్రియత మాట్లాడుతూ యోగా ప్రతినిత్యం చేయడం వల్ల ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో పిఈటి నాగులమ్మ, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే థామస్ గెలుపు చారిత్రాత్మకం



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** గంగాధర నెల్లూరు శాసనసభ్యులుగా డాక్టర్ వి ఎం థామస్ గెలుపు చారిత్రాత్మకమైనదని మండల టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు బండి ఢిల్లీ ప్రసాద్ రెడ్డి అన్నారు. గత 20 సంవత్సరాలు తరువాత గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేసి శుక్రవారం అసెంబ్లీలో అడుగుపెట్టిన ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్ చరిత్ర సృష్టించారని కొనియాడారు. వెదురుకుప్పం మండలాన్ని తిరుపతి జిల్లాలో కలపడానికి కీలక పాత్ర ఎమ్మెల్యే పోషించనున్నట్లు ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## ఉపాధిలో ఎంపీడీవో పరిశీలన



**వాకాడు, మేజర్ న్యూస్:** వాకాడు మండల పరిధిలోని నిడిగుర్తి పంచాయతీ పరిధిలోని శుక్రవారం మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో అవకతవకలు జరిగాయనే ఆరోపణలుపై ఎంపీడీవో వెంకటేశ్వరావు పరిశీలించారు. నిడిగుర్తి సచివాలయంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ మల్లాపు నాగరాజు, ఎంపీడీవో, ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ పై వచ్చిన ఆరోపణల పై సమగ్రంగా విచారించారు, ఫీల్డ్ అసిస్టెంట్ పై ఎలాంటి అవకతవకలు చేయలేదని, రోజువారి మాస్టర్లు ప్రకారం ఆన్లైన్ పేమెంట్ జరుగుతుందని, ఉపాధి కూలీలు ఎంపీడీవో దృష్టికి తీసుకువచ్చారు, ఉపాధి లో ఎలాంటి అవినీతి జరగలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ విజయ, ఫీల్డ్ అసిస్టెంట్స్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## వైష్ణవీ దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు



**చౌడేపల్లి, మేజర్ న్యూస్:** మండలంలోని పుదిపట్లలో వెలసివున్న వైష్ణవీ దేవి ఆలయం లో పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు ,అభిషేకాలు నిర్వహించారు.అర్చకురాలు శ్రావణి ఉదయాన్నే ఆలయంలోని ఆంజనేయ స్వామి వారిని,వైష్ణవి దేవి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పంచామృతాభిషేకాలు చేశారు.అశేష సంఖ్య లో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమం లో ఆలయ నిర్మాణ దాత వినోద్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## ఆదిశంకర ఇంటర్నేషనల్‌లో యోగాడే



**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్:** ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాలలో ఇంటర్నేషనల్ యోగా ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమాన్ని ఆదిశంకర కళాశాలల యాజమాన్యం, మహర్షి వేదిక్ యూనివర్శిటి పోలండే వారు సంయుక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సునీల్ దియోదర్, నేషనల్ బీజేపీ తరపున హాజరయ్యారు. కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తూ శారీరకంగా, మానసికంగా సంపూర్ణ ఆరోగ్యానికి యోగాభ్యాసం సులువైన సాధనమని తెలిపారు. ప్రపంచానికి ఆయుర్వేదంతో పాటు యోగా రూపంలో ఆరోగ్యాన్ని కూడా ప్రసాదించిన ఘనత మన దేశానికే చెందుతుందని డాక్టర్. శ్రీకృష్ణవేణి వ్యాఖ్యానించారు. యోగా గురువు నాగేశ్వంరావు, ఆధ్వర్యంలో విద్యార్థులు యోగాసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో కళాశాలల ఛైర్మన్ డ్వార్ వంకి పెంచలయ్య డైపర్ డాక్టర్, మోహన్, శేఖర్రెడ్డి, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## యోగా సాధన వల్ల ఆరోగ్యకరమైన జీవితం లభిస్తుంది

**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** యోగా సాధన వల్ల ఆరోగ్యకరమైన జీవితం లభిస్తుందని, మానసిక ప్రశాంతత యోగా వల్ల సాధ్యమవుతుందని యోగా శిక్షక్ పుల్లూరు కుమారస్వామి అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం శుక్రవారం నిర్వహించిన యోగబ్యాస ప్రదర్శనకు ఆయన పాల్గొన్నారు. కళాశాల జాతీయ సేవా పథకం విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో 200 మంది విద్యార్థిని విద్యార్థులు వివిధ యోగాసనాలు ప్రదర్శించారు. కళాశాల అకాడమిక్ డైరెక్టర్ ప్రొఫెసర్, శరవణ కుమార్ ప్రదర్శనకు నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎం, నిరంజన్ బాబు, మాట్లాడుతూ యోగా వల్ల శారీరక, మానసిక , ఆరోగ్యం మెరుగుపడి విద్యార్థుల్లో ఏకగ్రత జ్ఞాపకశక్తి పురుగుతుందన్నారు, ప్రతి ఒక్క విద్యార్థి విద్యతో అటు యోగా చేస్తూ మానసిక ఉల్లాసాన్ని పొంది ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ధాన్యం మనసుని శుద్ధి చేసే ఓ ప్రక్రియ అని యోగా సాధన వల్ల కలిగే అనేక ప్రయోజనాల గురించి అవగాహన పెంచడం కోసమే ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవం ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్త ది మీనా తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పట్టభద్రుల దినోత్సవం



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** విద్యార్థులంతా సమాజానికి ఉపయోగపడే పరిశోధనలను చేయాలని జేఎన్టీయూ అనంతపూర్ యూనివర్సిటీ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీర్ విభాగాధిపతి ప్రొఫెసర్ రమణారెడ్డి అన్నారు. రామచంద్రపురం మండలం వెంకట్రామాపురం సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన పట్టభద్రుల దినోత్సవంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కేవలం ఉద్యోగాల వేటకే పరిమితం కాకుండా పదిమందికి ఉపాధినిచ్చే యజమానులుగా ఎదగాలని ఆకాంక్షించారు. పరిశోధనల వైపు దృష్టిసారించాలని సూచించారు. అనంతరం కళాశాలకు చెందిన పదిమంది విద్యార్థులకు నగదు ప్రోత్సాహంతో పాటు పథకాలు, 128 మంది బి ఫార్మసీ , ఎం ఫార్మసీ విద్యార్థులకు డిగ్రీ పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ నిరంజన్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు నైతిక విలువలతో పాటు సాంకేతిక నైపుణ్యాలు పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఎం సుమలత, అకాడమిక్ డైరెక్టర్ ప్రొఫెసర్ శరవణ కుమార్, పరీక్షల నియంతన అధికారి సతీష్ కుమార్, విభాగ్యపతులు లావణ్య, జ్యోతి, శివగామి, సుచరిత పాల్గొన్నారు.

## ఏపీ హంస నూతన కార్యవర్గం ఎంపిక



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్ ఏపీ హంస నూతన కార్యవర్గాన్ని నాయుడుపేట సామాజిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం హంస రాష్ట్ర అధ్యక్షులు అరవ పాల్ సూచనల మేరకు జిల్లా అధ్యక్షులు చేజర్ల సుధాకర్ రావు,జిల్లా జనరల్ సెక్రెటరీ కమల్ కిరణ్‌ల అధ్యక్షతన జిల్లా వైస్ ప్రెసిడెంట్స్ నాగరాజు, రాజయ్య ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సూపరిండెంట్ డాక్టర్ ఎం.చంద్రకళ, గైనకాలజిస్ట్ డాక్టర్ రూప ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. నాయుడుపేట తాలూకా అధ్యక్షులుగా కన్నా వెంకట గోపాల్, అసోసియేట్ ప్రెసిడెంట్ గా కృష్ణవేణి, సెక్రటరీగా ఆకుల సుభాషిణి,ట్రెజరర్‌గా బల్లి ప్రభాకర్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ కె.వెంకట రమణయ్య, ప్రచార కార్యదర్శి హరి ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్స్‌గా బి చలపతి, వి సుబ్బరామయ్య, అరుణమ్మ, కుమార్, తిరుపాలు తాలూకా మహిళా వింగ్ సెక్రటరీగా కె.సంపూర్ణమ్మ, జాయింట్ సెక్రటరీలు కుసుమకుమారి,జె నాగలక్ష్మి,పి. మస్తానమ్మ,ఎస్ చందన అనురాధ లను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా హంస జిల్లా అధ్యక్షులు చేజర్ల సుధాకర్ రావు మాట్లాడుతూ ఈ కార్యవర్గంలో నిజాయితీగా సేవలు అందించడం తోపాటు ఉద్యోగుల సమస్యలపై స్పందించే వారిని మాత్రమే కమిటీ లో తీసుకోవడం జరిగిందన్నారు. వైద్య, ఆరోగ్య శాఖలో ఉన్న యాప్స్ తగ్గించి, ఫీల్డ్ లెవెల్ లో వైద్య సిబ్బందికి మంచిగా పట్టణ గ్రామస్థాయిలో ఆరోగ్య సేవలు అందించే విధంగా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ సాధనకు ఏపీ హంస కృషి చేస్తుందన్నారు, నూతనంగా నాయుడుపేట ఏపీ హంస తాలూకా అధ్యక్షులుగా ఎన్నికైన కన్న వెంకట గోపాల్ తాలూకా సెక్రెటరీ ఆకుల సుభాషిణి మాట్లాడుతూ ఆరోగ్య శాఖలో ఉద్యోగుల సమస్యలపై వెంటనే స్పందించి పరిష్కరిస్తారన్నారు.

## యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం : ప్రిన్సిపాల్ భువనేశ్వరి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** యోగాతో శారీరక, మానసిక, ఆధ్యాత్మిక, ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని, యోగతో శారీరక శ్రమ మాత్రమే కాదని, శ్వాస వ్యాయామాలతో మనుషులలో ఉన్న ఒత్తిడిని, ఆందోళనను తగ్గించి బయటకు తీసుకొచ్చి తద్వారా సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని శ్రీపద్మావతి మహిళా జూనియర్ కళాశాల




ప్రిన్సిపల్ డాక్టర్ సి భువనేశ్వరి తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ప్రిన్సిపల్ డా.సి.భువనేశ్వరి ఆధ్వర్యంలో యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జ్ఞానాన్ని ఆర్జించడంలో యోగాభ్యాసం ఎంతో ఉపకరిస్తుందని, యువతీ యువకుల్లో వృత్తి పరంగా ఎదురయ్యే మానసిక శారీరక సమస్యలకు యోగ సాధన తరుణోపాయాన్ని చూపుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ డా సి స్వరాజ్యలక్ష్మి, వివేకానంద కేంద్రం మారుతి మోహన్ రెడ్డి, కేంద్ర భారతి ప్రధాన కార్యదర్శి ధనుంజయరెడ్డి, లలిత, సురేంద్ర రెడ్డి విద్యార్థినిలను ఉద్దేశించి యోగా ప్రాముఖ్యతను తెలియజేశారు. తదనంతరం విద్యార్థులతో యోగాసనాలు చేయించి, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల జాతీయ సేవా పథకం ఇంచార్జ్ డా జి శారద, విద్యార్థి సమాఖ్య సభ్యులు డా జయమ్మ హాస్టల్ వార్డెన్ డా స్నేహలత, ఫిజికల్ డైరెక్టర్ సాయి సుమతి, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా లోని నియోజకవర్గ ఎమ్మెల్యేలకు ప్రమాణ స్వీకార శుభాకాంక్షలు

**- జిల్లా అధ్యక్షులు సి ఆర్ రాజన్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, జిల్లా కార్యాలయ మోహన్ రాజ్**

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభలో శుక్రవారం చిత్తూరు జిల్లా పరిధి లోని చిత్తూరు నియోజకవర్గ శాసనసభ సభ్యులుగా ప్రొటెమ్ స్పీకర్ గోరంట్ల బుచ్చయ్య చౌదరి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేసిన జిజేయం ట్రస్ట్ చైర్మన్, చిత్తూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, పలమనేరు నియోజకవర్గ శాసనసభ్యులుగా ప్రమాణస్వీకారం చేసిన మాజీ మంత్రి అమర్నాథరెడ్డి, జిడి నెల్లూరు నియోజకవర్గ శాసనసభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన సంతానోత్పత్తి ప్రముఖ శాస్త్రవేత్త డా థామస్ కి, చంద్రగిరి నియోజకవర్గ శాసనసభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన చిత్తూరు జిల్లా మాజీ అధ్యక్షులు పులివర్తి నాని కి, పూతలపట్టు నియోజకవర్గ శాసనసభ్యులుగా ప్రమాణస్వీకారం చేసిన ప్రముఖ మాజీ జర్నలిస్ట్ కలికిరి మురళీమోహన్ కి, నగిరి నియోజవర్గ శాసనసభ్యులుగా ప్రమాణస్వీకారం చేసిన గాలి భానుప్రకాష్‌కి జిల్లా టీడీపీ అధ్యక్షులు సిఆర్ రాజన్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్ జిల్లా టిడిపి కార్యాలయ కమిటీ ద్వారా ఓ ప్రకటనలో హృదయపూర్వక అభినందనలు తెలియ జేశారు.

## నీట్ పరీక్షల్లో అవకతవకలపై సమగ్ర విచారణ చేపట్టాలి: ఎన్‌ఎస్‌యుఐ




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** దేశవ్యాప్తంగా జరిగిన నీట్ పరీక్ష నిర్వహణలో అవకతవకలపై సమగ్ర విచారణ చేపట్టి, గతంలో జరిగిన పరీక్షను రద్దు చేసి మరొకసారి పరీక్ష నిర్వహించాలని ఎన్ ఎస్ యు ఐ డిమాండ్ చేసింది. అఖిల భారత కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు శుక్రవారం శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం నందు నీట్ పరీక్షలను రద్దు చేయాలని నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యార్లపల్లి గోపి గౌడ్, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెన్నే మల్లికార్జున, జిల్లా అధ్యక్షులు షేక్ జావిద్ మాట్లాడారు. నీట్ పరీక్షకు సంబంధించిన పేపర్ ను లీక్ చేసి 32 లక్షలకు అమ్మి విద్యార్థులకు తీరని అన్యాయం చేశారని విమర్శించారు. నీట్ పరీక్ష దేశవ్యాప్తంగా మరొకసారి నిర్వహించి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ పేపర్ లీకేజ్ కి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. యుద్ధాలు ఆపగలిగిన నరేంద్ర మోడీ పేపర్ లీకేజీలను ఎందుకు ఆపలేకపోయారో చెప్పాలని ప్రశ్నించారు. హర్యానా రాష్ట్రంలో ఒక కేంద్రంలో పరీక్ష రాసిన ఏడుమంది విద్యార్థులకు ఫస్ట్ ర్యాంక్ రావడంపై అనేక సందేహాలు ఉన్నాయన్నారు. సమగ్ర విచారణ జరిపి ప్రతి విద్యార్థికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సురేష్, రమణ, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాష్ట్ర ఫ్యాప్టో సెక్రెటరీ జనరల్ గా చిరంజీవి



**గూడూరు, మేజర్ న్యూస్:** రాష్ట్ర ఫ్యాప్టో సెక్రెటరీ జనరల్ గా ఏ పి టి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ చిరంజీవిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం ఎస్.టి.యు కార్యాలయం విజయవాడలో జరిగిన రాష్ట్ర ఫ్యాప్టో కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర ఫ్యాప్టో ఎన్నిక జరిగింది. ఈ ఎన్నికలలో ఏపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యస్.చిరంజీవి ని రాష్ట్ర ఫ్యాప్టో సెక్రెటరీ జనరల్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఏపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఫ్యాప్టో సెక్రెటరీ జనరల్ గా ఎన్నుక కావడం పట్ల గూడూరు డివిజన్ డివిజన్ ఏపీటీఎఫ్ నాయకులు శివరామిరెడ్డి, ఎం .రమణయ్య, బాబు, శివ, జైపాల్, భాస్కర్ రెడ్డి, మురళీమోహన్, తదితరులు హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రభుత్వ కార్యాలయాలలో సీఎం, డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే ఫోటోలు ఏర్పాటు

**రామచంద్రాపురం, మేజర్ న్యూస్:** మండల స్థాయిలోని ప్రభుత్వ కార్యాలయాలలో సీఎం, డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే ఫోటోలను స్థానిక టిడిపి నాయకులు ఏర్పాటు చేశారు. శుక్రవారం తహసిల్దార్, పోలీస్ స్టేషన్,, వెలుగు,ఎంపీడీవో కార్యాలయాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్, స్థానిక శాసనసభ్యులు పులివర్తి వెంకట మణి ప్రసాద్( నాని) ఫోటోలను ఎంపీడీవో ప్రత్యూష, డిప్యూటీ తహసిల్దార్ పునితారాణి, పోలీస్ స్టేషన్ రైటర్ సురేష్, వెలుగు కార్యాలయంలో ఏపీఎం రాధాకలకు ఫోటోలు అందజేశారు. స్థానిక టిడిపి యూత్ నాయకులు బండి విజయ్ కుమార్ రెడ్డి, బొడ్డు మధు రాయుల్ లు సొంత నిధులతో ఫోటోలు తయారు చేయించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎం తిరుమలరెడ్డి, జనార్దన్ చౌదరి, కే మధుసూదన్ రెడ్డి, వెంకట ప్రసాద్, జెడి జగన్, కే నరసింహారెడ్డి, రావిళ్ళ గిరిబాబు, పి జగదీష్, గజ్జల మహేష్, కోటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో యువకులకు తీవ్ర గాయాలు



**కార్వేటి నగరం, మేజర్ న్యూస్:** చిత్తూరు పుత్తూరు జాతీయ రహదారిలో కారు ఢీకొని ఇద్దరికీ తీవ్ర గాయాలు తగిలాయి. వివరాలు ఇలా ఉన్నాయి. కార్వేటినగరం మండలం ఆర్ కేవిబి పేట గ్రామం వెళ్లే దారి వద్ద కారు ద్విచక్రవాహనం ఢీకొని ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిని స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ చికిత్స నిర్వహిస్తున్నారు. గాయపడిన యువకులు నారాయణ వనం మరొకరిది నింద్ర గ్రామానికి చెందినవారు. మెరుగైన వైద్యం కోసం తిరుపతికి తరలించారు.

## ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జేఏసీ ఎన్నికలు




**పుత్తూరు, మేజర్ న్యూస్:** ఏపీ సమగ్ర శిక్షణ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జేఏసీ ఎన్నికలు బుధవారం ఏవి నాగేశ్వరావు అధ్యక్షతన విజయవాడ ఎం బి బి కే విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. ఈ ఎన్నికలో తిరుపతి జిల్లాకు ప్రాతినిధ్యం కల్పిస్తూ పుత్తూరు మండలంలో సిఆర్ఎంటి గా పనిచేస్తున్న ఇ. ముని కృష్ణయ్యకి రాష్ట్ర జేఏసీ వైస్ ప్రెసిడెంట్ గా, అదే విధంగా శ్రీ కాళహస్తి మండలం ఏం ఐ ఎస్ గా పని చేస్తున్న కే. మాధవయ్యకి రాష్ట్ర జేఏసీ జాయింట్ సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు వేర్వేరుగా మాట్లాడుతూ సమగ్ర శిక్షా వ్యవస్థలో పని చేసే అన్ని విభాగాల ఉద్యోగుల సమస్యలను రాష్ట్రస్థాయి అధికారుల దృష్టికి తీసుకు వెళ్లి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలియజేశారు.వారిని ఎన్నుకొన్నందుకు అన్ని విభాగాల ఉద్యోగస్తులకు కృతజ్ఞతలు, ధన్యవాదములు తెలియజేశారు.

## ఘనంగాఅంతర్జాతీయ యోగా దినోత్సవం

**శాంతిపురం మేజర్ న్యూస్:** స్థానిక మండల పరిధిలోని శ్రీశ్రీ పరమహంస యోగానంద విద్యాలయంలో అంగరంగ వైభవంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం, విద్యాలయ కౌన్సిల్ ఎన్నిక వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రార్థనతో ప్రారంభం కాగా, యోగాసనాలు, ర్యాలీతో ముగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన స్వామి శుద్ధానంద జి, బ్రహ్మచారి స్వామి నిరంజనానంద్ జి, విద్యాలయ చైర్మన్ గోపాల్ అగర్వాల్ ఈ కార్యక్రమంలో పాల్గొని అంతర్జాతీయ యోగా దినోత్సవం గొప్పతనాన్ని, మన నిత్య జీవితంలో యోగాసనాలకు గల ప్రాముఖ్యతలి గురించి విద్యార్థులకు తెలియజేసి, యోగాను మన దయనందిన జీవితంలో ఒక భాగంగా చేసుకుని లిమంచి ఆరోగ్యాన్ని, మనోబలాన్ని, ఆత్మస్థైర్యాన్నిలి పెంపొందించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో విద్యాలయ కమిటీ మెంబర్ చక్రపాణి రెడ్డి, గురూజీ భక్తులు నారాయణ శెట్టి, చంద్రశేఖర్, గణపతి శాస్త్రి, కోదండప్ప కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాలయ ప్రిన్సిపల్ ఆజాద్ హుస్సేన్ పాల్గొని విద్యాలయ కౌన్సిల్లో సభ్యులుగా ఎన్నికైన విద్యార్థులకు వారి యొక్క బాధ్యతలను చక్కగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యాలయ సిబ్బంది, ప్రతి ఒక్కరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు

## వేడుకగా పులిగుండు గిరి ప్రదక్షిణ

**పెనుమూరు మేజర్ న్యూస్:** స్వయంభు పులిగుంటేఈశ్వర స్వామి దేవస్థానంలో వైశాఖ మాస పౌర్ణమి పూజలను శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. సుప్రభాత సేవ నుండి పార్వతి దేవి సమేత పులిగుంటిఈశ్వర స్వామికి ప్రత్యేక అర్చనలు, అభిషేకాలను కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఉత్సవ మూర్తులైన పార్వతీదేవి సమేత పులుగుంటేశ్వర స్వామికి అత్యంత వైభవంగా పాలాభిషేక కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు. అనంతరం ఉత్సవమూర్తులైన పార్వతి దేవి సమేత పులిగుంటేశ్వర స్వామిని శేష వాహనంపై గిరి ప్రదక్షణ కార్యక్రమాన్ని చేపట్టారు. దీంతో 167వ గిరి ప్రదక్షణ కార్యక్రమాన్ని స్థానిక పులిగుంటి స్వర దేవస్థానం నుండి గుంటుపల్లి రోడ్డు, కన్నికా కాపురం రోడ్డు, కొత్త రోడ్డు, తానా మిట్ట, దొడ్ల డైరీ, సీఎస్ అగ్రహారం కాలనీ మీదుగా స్వామివారి ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు. ఈ కార్యక్రమానికి కార్యనిర్వహకులుగా, షణ్ముఖ రెడ్డి, సుబ్రహ్మణ్యం, స్వామి వారి భక్తుల తదితరులు పాల్గొన్నారు.

## ముచ్చివోలు పాండురంగ స్వామి సేవలో దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి మండలం ముచ్చివోలు గ్రామంలో శ్రీ పాండురంగ స్వామి దేవస్థానం పండరీ భజన బృందం ఆధ్వర్యంలో శ్రీ రుక్మిణి పాండురంగ స్వామి వార్ల 64వ వార్షికోత్సవ%శీ% బ్రహ్మోత్సవములు ఆనంద అగ్నిగుండ ప్రవేశ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానము మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పాల్గొన్నారు అనంతరం శ్రీ రుక్మిణి పాండురంగ స్వామి వారిని ప్రత్యేక పూజలు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీరుక్మిణి పాండురంగ స్వామి వార్ల 64వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవములులో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది అని తెలియజేశారు. ఈ గ్రామ ప్రజలందరికీ కూడా శ్రీ రుక్మిణి పాండురంగ స్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడు ఉండాలని స్వామి వారిని కోరుకున్నాను తెలిపారు. ఈ కార్యక్రమంలో ముచ్చివోలు గ్రామం పెద్దలు రాఘవులు, నరసయ్య, సుబ్రహ్మణ్యం, జనార్ధన్, వెంకట రాఘవులు, సుబ్రహ్మణ్యం, కృష్ణణ నాయుడువెంకట రామానాయుడు, నాయుడు, పట్టణ ప్రముఖులు గిరి ప్రసాద్ గౌడ్, కొల్లూరు హరినాథ్ రాయుడు, తేజు, సుధీర్, సాయి , గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



పాండురంగ స్వామి దేవస్థానంలో దేవస్థానం మాజీ చైర్మన్

## పీఎంజే జువెలరీ ఎగ్జిబిషన్ ప్రారంభం

**తిరుపతి సిటీ, మేజర్ న్యూస్:** పిఎంజే జూలరిస్ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు నిర్వహించిన జ్యువలరీ ఎగ్జిబిషన్ ను తిరుపతి కార్పొరేషన్ మేయర్ డాక్టర్ శిరీష శుక్రవారం ప్రారంభించారు.స్థానిక లక్ష్మీపురం సర్కిల్ వద్దనున్న పి ఎల్ ఆర్ కన్వెన్షన్ హాల్ వద్ద జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు.ఈ సందర్భంగా పిఎంజే క్లస్టర్ మేనేజర్ అరవింద్ కుమార్ మాట్లాడుతూ తిరుపతి నగరంలో మూడు రోజుల పాటు పీఎంజే జ్యువెలర్స్ ప్రదర్శన మరియు అమ్మకం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రముఖ హీరో మహేష్ బాబు కుమార్తె సితార అంబాసిడర్ గా ఉన్న సితార కలెక్షన్ను కూడా ఇక్కడ అందుబాటులో ఉంచామని తెలిపారు. సరే కొత్త డిజైన్లతో మహిళలకు ఆకర్షించే ఆభరణాలను ప్రదర్శనలో విక్రయానికి ఏర్పాటు చేశామని అన్నారు.ఎగ్జిబిషన్స్ సందర్భంగా ప్రత్యేకంగా ప్రతి కొనుగోలు పై స్కీమును వినియోగదారులకు అందుబాటులో తీసుకొచ్చామన్నారు.మూడు రోజులులో 8 సంవత్సరాల నుంచి 80 సంవత్సరల వయసు కలిగిన అందరికి అందుబాటులో మన పీఎంజె జువెలరీస్ వారు మన తిరుపతి పరిసర ప్రాంతాలు వారికి అందుబాటులో ఉంటాయి అని,ప్రత్యేకంగా వివాహానికి సరిపడు అన్ని రకాల డిజైన్స్ మా దగ్గర అందుబాటులో ఉంటాయని తెలిపారు. వినియోగదారులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో తిరుపతి మేనేజర్స్ చంద్ర, సోమశేఖర్ రెడ్డి, రషీద్,పిఎంజె సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా ద్రౌపతి దేవి కళ్యాణోత్సవం

**పెనుమూరు మేజర్ న్యూస్:** పెనుమూరులో శ్రీ మహాభారతం అయజ్ఞ మహోత్సవంలో భాగంగా ముత్యాలమ్మ గుడి దేవస్థానంలో మహాభారత మహోత్సవం ఘనంగా నిర్వహించారు శుక్రవారం ద్రౌపతి దేవి కళ్యాణోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవంలో అర్చకుల వేదమంత్రాలు చరణ మధ్య వైభవ్వేతంగా ద్రౌపది కల్యాణ వైశాల్యం చేపట్టారు. ఈ కళ్యాణోత్సవానికి ఉపాయదారులు పెనుమూరు గ్రామానికి చెందిన నల్లబోతు కుటుంబానికి చెందిన కృష్ణమ్మ నాయుడు పావులవ్వ సాలమ్మ రాజా నాయుడు చంద్రావతి రవితేజ హరిప్రసాద్ నికిత వ్యవహరించారు. ఉభయ దారులు ఉత్సవమూర్తులైన ద్రౌపతి దేవి సమేత ధర్మజ భీమార్జునా నకుల సహదేవుల సమేత కళ్యాణోత్సవానికి ఘనంగా చేపట్టారు. దీంతో పెనుమూరు చుట్టుపక్కల గ్రామస్తులు అధిక సంఖ్యలో ద్రౌపతి దేవి కళ్యాణోత్సవంలో పాల్గొనడం జరిగింది. అనంతరం ఆలయ నిర్వహకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.



## బీసీ మంత్రి వర్యులు సబితను కలిసిన ఏపీ సంచారజాతుల రాష్ట్ర అధ్యక్షులు పూసల రవి

**పలమనేరు మేజర్న్యూస్:** ఏపీ సచివాలయంలో శుక్రవారం మాజీ శాసనసభ్యులు శ్రీ బగ్గిడి గోపాల్తో కలసి బీసీ మంత్రి సబితని కలిసి పుష్పగుచ్చం అందించి అభినందనలు పలమనేరు పట్టణానికి చెందిన ఏపీ సంచార జాతులు, దాసరి రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు పూసల రవి తెలియజేశారు.



## ప్రకృతి వ్యవసాయ క్షేత్ర సందర్శన కోసం జిల్లా అధికారులు




**శాంతిపురం మేజర్ న్యూస్:** శాంతిపురం మహిళా మండలం సమైక్య లో ఈరోజు ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో సమావేశ కార్యక్రమం నిర్వహించారు ఈ సమావేశంలో భాగంగా కుప్పం నియోజకవర్గం లో 2024-25 సంవత్సరంలో ప్రకృతి వ్యవసాయ విస్తరణలో భాగంగా రైతులను ఖరీఫ్ సీజన్ లో పూర్తి స్థాయిలో నవధాన్యాల సాగుపై దృష్టి పెట్టాలని అంతర పంటలు వేసుకొని బీడులేని భూములుగా మార్చాలని అన్నారు పండ్ల తోటలలో అంతరపంటలు గురించి 2024-25 సంవత్సరం ప్రణాళిక గురించి స్టేట్ టీం చంద్రశేఖర్ ,సురేంద్రరెడ్డి , వాసు డీపీఎం పీ శ్రీనివాసులు డ్ఎల్ఎంపీ మండల స్థాయి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. సమావేశం కు. మాస్టర్ ట్రైనర్స్ ఐసిఆర్పీలు యూనిట్ ఇన్చార్జీలు లు హాజరు అయ్యారు.